నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం నవంబర్ 29, 2024 www.navatelangana.com

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ- మిర్యాలగూడరూరల్

నేడు మిర్యాలగూడ పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ రవీందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 33/11కేవీ ఎఫ్‌సీఐ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవి హనుమాన్‌పేట ఫీడర్, 33/11 కేవీ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవీ ఆశోక్ ఫీడర్ ఫీడర్ కింద రోడ్డు వైండింగ్ పనులు నడుస్తున్నందున నేడు పట్టణంలోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ నుంచి జనతా బుక్‌స్టాల్ వరకు ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-దామరచర్ల

విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా, ఇష్టంగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. దామరచర్ల లోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల ను గురువారం ఆమె తనిఖీ చేశారు. భోజనశాల, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంటచేసే ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. తరగతి గదులలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించి సమాధానాలు రాబట్టారు. చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. చదువుతూనే మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తారని, ఎవరు నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. బాలికలు విద్యలో ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో మంచి జీవితాన్ని పొందాలని కోరారు. శీతాకాలంలో చలి ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకొని వేడి వేడి ఆహారం స్వీకరించాలని సూచించారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని వ్యర్థాలన్నీ ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. ఆమె వెంట తహసిల్దార్ జవహర్ లాల్ ,డిసిఓ లక్ష్మయ్య, మండల విద్యాధికారి బాలాజీ నాయక్, ప్రిన్సిపల్ కవిత ఉన్నారు.

7న సీఎం చేతుల మీదుగా...

బ్రాహ్మణ వెల్లంల డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం

- త్వరలో రైతులందరికీ రైతు భరోసా
- తెలంగాణ వ్యాప్తంగా రైతు సభలు
- జిల్లాలో మిగిలిపోయిన ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం
- రోడ్లు భవనాలు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



డిసెంబర్ 7న బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు, నల్గొండలోని మెడికల్ కళాశాల ను సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవాల అనంతరం ఎన్జీ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు రిజర్వాయర్ ను ఇప్పటికే నింపినట్టు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో చుట్టుపక్కల గ్రామాలలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు సాగు ఆయకట్టు పెరుగుతుందన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో 18 సంవత్సరాల తన చిరకాల వాంఛ నెరవేరబోతుందన్నారు. నల్గొండ పట్టణంలో రూ.110 కోట్లతో స్పెషల్ డెవలప్‌మెంట్ కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తోపాటు పలు అభివృద్ధి పనులు, రూ.40 కోట్లతో నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన, రూ.275 కోట్లతో నిర్మించిన మెడికల్ కళాశాల భవనాన్ని సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా పాత టౌన్ హాల్లో కొత్తగా జిల్లా గ్రంథాలయంకు శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. వీటితో పాటు రూ.100 కోట్లతో లతీఫ్ షాప్ దర్గా, బ్రహ్మంగారి గుట్ట ఘాట్ రోడ్డులకు శంకుస్థాపన చేయడానికి ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ఎస్టిమేట్ వేసినట్టు చెప్పారు. వీలైతే వీటిని సీఎంతో శంకుస్థాపన చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో పాటు, ఎంపీ,ఎమ్మెల్యేలు పాల్గొంటారని పేర్కొన్నారు. శుక్రవారం సీఎం పర్యటనకు సంబంధించి ఖచ్చితమైన తేదీని ప్రకటించి చెబుతానని పేర్కొన్నారు.

త్వరలో రైతులందరికీ రైతు భరోసా

త్వరలో రైతులందరికీ రైతు భరోసా డబ్బులను వారి ఖాతాలో జమ చేస్తామని,తెలంగాణ వ్యాప్తంగా త్వరలో రైతు సభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో రైతులకు చెల్లిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు అన్నిటిని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మూసితో ఎక్కువ నష్టపోయేది, అనారోగ్యం పాలయ్యేది నల్లగొండ జిల్లా ప్రజలేనని అన్నారు. మూసి ప్రక్షాళనతో న్యాయం జరుగుతుందన్నారు. ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గానికి సంబంధించి రెండు మిషన్లు త్వరలో జిల్లాకు చేరుకుంటాయని, 20 నెలల్లోనే సొరంగ మార్గాన్ని పూర్తి చేస్తామని అన్నారు. దీంతో ఎంఆర్పితో పని లేకుండా నీళ్లు వస్తాయని తెలిపారు.

రూ.500కు గ్యాస్ సిలిండర్ ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే

దేశంలో ఎక్కడలేని విధంగా రూ 500 కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా 200 యూనిట్ల కరెంటును కూడా ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. నెలకు రూ.300 కోట్లను భరిస్తూ మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు బిజెపి అధికారాల్లో ఉన్న రాష్ట్రాలలో ఎక్కడ కూడా అమలు కావడం లేదన్నారు.

రూ. 30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు

రూ.30 వేల కోట్లతో చేపట్టబోయే రీజినల్ రింగ్ రోడ్డు శంకుస్థాపనకు ప్రధాని మోడీ, కేంద్రమంత్రి గడ్కరీ ని కలిసి ఆహ్వానిస్తామన్నారు. అభివృద్ధి, నిధుల కోసం కేంద్ర మంత్రులను కలుస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్-విజయవాడ రోడ్డును కేంద్రమంత్రి గట్కరితో చర్చించి ఫైనల్ చేస్తామన్నారు. నల్గొండ రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి టెండర్లు పిలవడం జరిగిందని ,అవి కూడా త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బుగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే : ఎమ్మెల్యే



మిర్యాలగూడ రూరల్



నకిరేకల్

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. జ్యోతిరావుపూలే 134వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పూలే ఎనలేని కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ...సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసి జేఏసీ మిర్యాలగూడ కోకన్వీనర్ దాసరాజు జయరాజ్, వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల

చిట్యాల : మహిళల హక్కుల కోసం, వారి విద్యాభివృద్ధికి శాయశక్తులా కృషి మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,మల్లం మహేష్ లు అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్, నాయకులు నాతి వెంకట్రామయ్య,అరూరి శంభయ్య, సుర్కంటి బుచ్చిరెడ్డి,రాం రెడ్డి,పోలగోని సత్తయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిబా పూలే చేసిన కృషి మహోన్నతమైనదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు సోమ యాదగిరి, కొప్పుల ప్రదీప్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, మారం వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ పల్లె విజయ్, నాయకులు రాచకొండ వెంకన్న, సామ శ్రీనివాస్ రెడ్డి, గొర్ల వీరయ్య, సదానందం, యానాల లింగారెడ్డి, గుర్రం గణేష్ పాల్గొన్నారు.

క్లాక్ టవర్ : నల్లగొండ గడియార సెంటర్లోని మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు బలహీన వర్గాల అభ్యున్నతికి వారు చూపిన మార్గం అనుసరణీయమని ప్రతి ఒక్కరు వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ , బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి, మాజీ జెడ్పిటిసి తుమ్మల లింగస్వామి, నల్గొండ మండల అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి, మెరుగు గోపి బడుపుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల్లో ...

అదనపు కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ- త్రిపురారం

ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల భోజనం వికటించి విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్న నేపథ్యంలో గురువారం కంప సాగర్ ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తనిఖీ చేశారు. పాఠశాలలో వంట గదులు, స్టోర్ రూంలను పరిశీలించి వంట సిబ్బందిని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు భోజనం వండేటప్పుడు పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచాలని, వంట సామగ్రిపై మూతలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న బియ్యం, కూరగాయలు, వంటనూనె పరిశీలించి చూశారు. హాస్టల్లో ఉన్న సిబ్బంది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్య తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ట్రక్ షీట్ వివరాలను ధాన్యం తేమ వివరాలను వ్యవసాయ శాఖ అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడుతూ సకాలంలో ధాన్యం డబ్బు అకౌంట్లో జమవుతుందా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అలసత్వం వహించరాదని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల్లో ఉండాలన్నారు. మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమగ్ర కుల సర్వే డాటా ఎంట్రీ పనులను కూడా పరిశీలించారు. డాటా ఎంట్రీని పూర్తి చేసి మండలం ముందుండాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ కుమారి, తాసిల్దార్ ప్రమీల, మండల విద్యాశాఖ అధికారి రవి నాయక్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, దీపక్, హరీష్, పీఏసీఎస్ సీఈఓ కొరివి నర్సయ్య, ఏఈఓ స్వాతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగలక్ష్మి చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణానికి చెందిన ఎస్ పి ఆర్ పాఠశాల కరస్పాండెంట్ కన్నయ్య గౌడ్ సతీమణి నాగలక్ష్మి దశదినకర్మ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-చింతపల్లి

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయ బాలికల పాఠశాలను ఆకస్మికతకంగా గురువారం తనిఖీ చేసారు.అనంతరం విద్యార్థులకు మధ్యాహ్నం భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో భోజనం చేశారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్, ఆ పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజీ జడ్పీటీసీ జంగిడి నర్సింహా యాదవ్, మాజీ జడ్పీటీసీ హరి నాయక్, మాస భాస్కర్, యాంగిరేకుల గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం వెంకట్ నర్సింహా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, ముచ్చర్ల యాదగిరి, రవీందర్ గౌడ్,ఆంధ్ర రాజేష్ ,మాజి ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, సదానందం, మాల్ మార్కెట్ డైరెక్టర్ గౌని జంగయ్య, గోవింద్ రవి, ఓరుగంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ

మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్ చెక్కులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు మాట్లాడారు.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ కల్యాణ లక్ష్మి లబ్దిదారులకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం తప్పకుండా ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, ఉప్పు శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌని జంగయ్య గౌడ్స,దానందం, కాసారపు శ్రీనివాస్, ఎలిమినేటి నర్సింహా,గోవింద్ రవి, ఓరుగంటి యాదయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు రియజ్, డిప్యూటీ తహసీల్దార్ హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



దేవరకొండ



నల్లగొండ



చిట్యాల

నవతెలంగాణ-దేవరకొండ

డిసెంబర్ 2.3 .4 తేదీలలో మిర్యాలగూడలో జరుగుతున్న సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని. ఆ పార్టీరాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య పిలుపునిచ్చారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 21న మిర్యాలగూడ పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని ఈ బహిరంగ సభకు దేవరకొండ నియోజకవర్గం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసే ఏకైక పార్టీ సీపీఐ(ఎం)అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి. ఆనంద్,నల్ల వెంకటయ్య,మండల కార్యదర్శి నాగటి నాగరాజు ,గుడుగుండ్ల. రాములు, కావలి. కృష్ణయ్య , బిజిలి లింగయ్య, మలిగిరెడ్డి పర్వత్ రెడ్డి, నల్ల శీను, బుడిగ వెంకటేష్ ,ఎండి. రహీం, తదితరులు పాల్గొన్నారు.



త్రిపురారం


త్రిపురారం : సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారంమండల కేంద్రంలో లో పార్టీ బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2,3,4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం 21వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 2న భారీ బహిరంగ సభ ఎన్ఎస్ పి గ్రౌండ్లో జరుగుతుందని ఈ సభకు త్రిపురారం మండలం నుండివేలాదిగాతరలిరావాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీను, మండల కమిటీ సభ్యులు చందన బోయిన లక్ష్మయ్య చందన బోయిన రామచంద్రు, చందనబోయిన అంజయ్య, కొప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్య, అన్నపాక వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ : ఎర్ర జెండాను ఆదరించి, ప్రజా పోరాటాలను బలపరిచి సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న ఉద్యమాలకు విరివిగా విరాళాలు ఇవ్వాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. గుర్రంపోడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా 21 వ మహాసభల సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. గురువారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్గొండ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడ పట్టణంలో జిల్లా 21 వ మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం, ప్రజా పోరాటాల నిర్వహణ కోసం ప్రజలందరూ ఆదరించాలన్నారు. ప్రభుత్వాలు మారినా ,పాలకులు మారినా ప్రజా సమస్యలు పరిష్కారం నోచుకోలేదన్నారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించే సొరంగ మార్గాన్ని పూర్తి చేయడంలో పాలకులు విఫలం చెందారని వెంటనే పూర్తి చేసి ప్రతి ఎకరానికి నీరందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వనమాల కామేశ్వర్ మండల కమిటీ సభ్యులు హుస్సేన్ ,సర్వయ్య ,చంద్రయ్య, ఆంజనేయులు ,లాలయ్య ,యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు.

కేతెపల్లి : డిసెంబర్ 2 మిర్యాలగూడ లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్ భవన్లో ఆ పార్టీ జిల్లా మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మహాసభల విజయవంతనికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, లకపాక రాజు మండల కమిటీ సభ్యులు వీరబోయిన చౌడయ్య వంగూరి వెంకన్న చౌగోని నాగయ్య పాల్గొన్నారు.

చిట్యాల : సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా మహాసభల సందర్భంగా డిసెంబర్ 2వ తేదీన మిర్యాలగూడలో జిరగే బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,మల్లం మహేష్ లు విజ్ఞప్తి చేశారు.మండలంలోని వెలిమినేడు గ్రామంలో గురువారం నాడు బహిరంగ సభ వాల్ పోస్టర్స్ ను వారు విడుదల చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా సిపిఎం మహాసభల సందర్భంగా డిసెంబర్ రెండవ తేదీన జరిగే బహిరంగ సభకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి లు హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్, నాతి వెంకట్రామయ్య,అరూరి శంభయ్య, సుర్కంటి బుచ్చిరెడ్డి,అరూరి దుర్గయ్య,పోలగోని సత్తయ్య, రాంరెడ్డి, లింగయ్య, ఊశయ్య ,తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : డిసెంబర్ 2 తేదీన మిర్యాలగూడలో జరిగేసీపీఐ(ఎం)నల్గొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా ప్రజా ప్రదర్శనతో పాటు గొప్ప బహిరంగ సభకు ప్రజలు, శ్రామికులు, మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలనిఆ పార్టీ నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 లక్షల రుణమాఫీ అరులైన వారందరికీ అమలు చేయాలని, రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సైదులు, వెంకటేష్, మల్లయ్య సరిత, వెంకటమ్మ, సత్తయ్య రాములు, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

మిర్యాలగూడ రూరల్ : మిర్యాలగూడలో డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేస్తుంటే ప్రజలకు అండ దండగ నిలిచి అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించిన ఘనత కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. గురువారం స్థానికంగా జిల్లా 21వ మహాసభల పోస్టర్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ డిసెంబర్ 2న జరిగే భారీ బహిరంగ సభను అధిక సంఖ్యలో జనం హాజరై విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో బిఎం.నాయుడు, మండరాజు, గోవర్ధన్ రెడ్డి, నజీర్,,సురేందర్, బుచ్చిబాబు ప్రసాదు, కనకమ్మ, ఎల్లమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నవతెలంగాణ- కట్టంగూర్



రెసిడెన్షియల్ పాఠశాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంఈఓ అంబటి అంజయ్య సూచించారు. గురువారం మండలంలోని చిన్నపురి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ బాలిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు పాఠశాలలోని భోజనశాల వంట సామగ్రిని పరిశీలించారు. వంటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, తాజా కూరగాయలను వాడాలని వంటకు ఉపయోగించే సరుకులను పప్పులు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకొని పురుగులు, రాళ్లు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ మాధవి ఉన్నారు.

డిజిటల్ సభ్యత్వ నమోదులో టాప్ టెన్‌లో గాజుల సుకన్య

నవతెలంగాణ-నకిరేకల్

మహిళా కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదులో ఆల్ ఇండియా లెవెల్‌లో సత్తా చాటి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, నకిరేకల్ మున్సిపాలిటి 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ టాప్ టెన్‌లో నిలిచినట్లు ఆ పార్టీ రాష్ట్ర మహిళా నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుకన్య శ్రీనివాస్ మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత నాయకత్వంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆశీస్సులతో డిజిటల్ సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. సభ్యత్వ నమోదుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఏసీ, ఫ్రిడ్జ్, రిపైర్స్, సర్వీసింగ్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

స్టేట్ బ్యాంకు ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో నల్గొండ, సూర్యాపేట, యదాద్రిభువనగిరి జిల్లాల నిరుద్యోగ గ్రామీణ యువకులకు 30 రోజుల పాటు ఏసీ, ఫ్రిడ్జ్,రిపైర్స్, సర్వీసింగ్ లో ఉచిత శిక్షణను భోజనవసతి సౌకర్యంతో ప్రారంభిస్తున్నామని. ఎస్‌బిఐ ఆర్సెటి డైరెక్టర్. ఇ. రఘుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 19 నుండి 45 ఏండ్ల వయస్సు మధ్య వుండి 10 వ తరగతి పాసైన నిరుద్యోగ గ్రామీణ యువకులకు ఎస్‌బీఐ ఆర్సెటి రాంనగర్‌లో ఈ నెల 30 వ తేది వరకు దరఖాస్తుచేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 9701009265 నెంబర్లు ను సంప్రదించాలని కోరారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | నవంబర్ 29, 2024 | www.navatelangana.com

మోడల్ స్కూల్‌లో ఎంఈఓ తనిఖీ

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను గురువారం మండల విద్యాధికారి ఇట్టమల్ల శాంతయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అనంతరం మాట్లాడుతూ తక్షణమే విద్యార్థులచే ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేయవలసిందిగా తెలియపరిచారు. ఫుడ్డు తయారుచేసిన తర్వాత ప్రధానోపాధ్యాయులు లేదా ఇంచార్జ్ మొదటగా భోజనం చేసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించవలెనని సూచనలు చేయడం జరిగింది. వంట తయారు చేస్తున్న ప్రాంగణంలో పరిశుభ్రత పాటించవలెనని, వంట నిర్వాకులు వారు కూడా పరిశుభ్రతను పాటించవలెనని, వంటలు పాఠశాల ప్రాంగణంలోనే తయారు చేయవలసిందిగా సూచించారు. ఫుడ్ కమిటీల వివరాలు ఎంఆర్సీకి పంపించవలసిందిగా విద్యార్థులు కూడా పరిశుభ్రతను పాటించవలసిందిగా తెలిపారు. పరిశుభ్రమైన నాణ్యమైన కూరగాయలు, వంట సామాగ్రి పరిశుభ్రముగా ఎప్పటికప్పుడు సరి చూసుకోవాల్సిందిగా, మధ్యాహ్న భోజనం విషయంలో అవసరం మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సీఆర్పీ శ్యామ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన పల్లవి

నవతెలంగాణ-కోదాడరూరల్



ఈనెల 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చెకుముకి నైపుణ్య పరీక్ష నిర్వహించారు. అనంతగిరి మండలం పరిధిలోని పాలవరం జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని మట్టపల్లి పల్లవి విజేతగా నిలిచింది డిసెంబర్ నెలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిరియాల వెంకటయ్య తెలిపారు. జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ స్థానం గెలవాలని పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థినికి పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఘనంగా సన్మానించారు.

నేటి నుండి సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా తృతీయ మహాసభలు

- ఏర్పాట్లు పూర్తిచేసిన ఆహ్వాన సంఘం
- నేడు బహిరంగ సభ
- రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాక

నవతెలంగాణ-సూర్యాపేట



పోరాటాల పురిటిగడ్డ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్ర బిందువుగా ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29,30, డిసెంబర్1 తేదీలలో సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలకు జిల్లా కేంద్రం ముస్తాబైంది. ఈ మహాసభల విజయవంతం కోసం గత 20 రోజులుగా 8 కమిటీలుగా ఆహ్వాన సంఘంగా ఏర్పడి మహాసభల విజయవంతం కోసం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మహాసభల ప్రచారం కోసం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రధాన వీధుల్లో వాల్ రైటింగ్ తో పాటు, సిపిఐఎం పార్టీ జెండాలు,తోరణాలు, ఫ్లెక్సీలతో అలంకరణ చేశారు.దీంతో జిల్లా కేంద్రం ఎరుపుమయంగా మారింది. ఈ మహా సభలకు జిల్లా వ్యాప్తంగా 500 మంది ఎంపిక చేసిన ప్రతినిధులుల తో పాటు ఆహ్వానితులు, సీనియర్ సిటిజన్స్ ఈ మహాసభలో పాల్గొంటున్నారు. సూర్యాపేట పట్టణంలో మహాసభల ప్రచారం కోసం మైకు ప్రచారం విస్తృతంగా చేపట్టారు. మహాసభల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఇంటింటికి సీపీఐ(ఎం) పేరుతో ప్రజల వద్దకు వెళ్లి మాస్ ఫండ్ క్యాంపెయిన్ చేపట్టగా ప్రజల నుండి విస్తృతంగా స్పందన వచ్చింది.

నేడు బహిరంగ సభ

సిపిఐఎం జిల్లా మహాసభల ప్రారంభం సందర్భంగా జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో వేలాది మందితో బహిరంగ సభ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు కుడ కుడ రోడ్డులోని భాగ్యలక్ష్మి రైస్ మిల్లు నుండి ప్రజా ప్రదర్శన ప్రారంభం కానుంది. ఈ ప్రదర్శనకు ముందు1000 మంది యువకులచే రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు జరగనుంది. ఈ కవాతు విజయవంతం కోసం వివిధ మండలాల్లో యువకులకు శిక్షణ ఇచ్చారు. 500 మంది కోలాట దళంతో ప్రదర్శన నిర్వహించనున్నారు. అదేవిధంగా డప్పు కళాకారులతో పాటు విచిత్ర వేషధారణలు ఉండనున్నాయి. ర్యాలీ అనంతరం వేలాది మందితో గాంధీ పార్కులో బహిరంగ సభ జరుగనుంది ఈ సభకు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి లు హాజరవుతున్నారు.

మహాసభలకు ఏర్పాట్లు పూర్తి....సిపిఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



ఈనెల 29,30, డిసెంబర్ 1 తేదీలలో జరిగే సిపిఐఎం పార్టీ జిల్లా తృతీయ మహాసభల ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. మహాసభల సందర్భంగా ఈనెల 29న గాంధీ పార్క్ లో జరిగే బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. మహాసభల సందర్భంగా రెండు రోజులపాటు హాజరయ్యే ప్రతినిధులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

దేశాభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకం

- ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



వ్యక్తి ఎదిగినప్పుడు సమాజం ఎదుగుతుందని సమాజం ఎదుగుదలతో దేశ అభివృద్ధి జరుగుతుందని అలాంటి అభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్) జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. గురువారం స్థానిక కోర్టులోని బార్ అసోసియేషన్ ప్రాంగణంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంతోమంది అమరవీరుల పోరాటం రాజ్యాంగం ద్వారా రాష్ట్రం ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. చట్టపరమైన మార్పులతో పాటు అభివృద్ధి చట్టాల మార్పు పై అవగాహన ఎంతో అవసరం అన్నారు. చట్టాలపై న్యాయవాదులకు పూర్తి అవగాహన ఉన్నప్పుడే కేసుకు సత్వర పరిష్కారం లభించి కక్షిదారులకు సరైన న్యాయం చేయగలుగుతారన్నారు. ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని ఒకరి ద్వారా ఒకరు చర్చ జరుపుకున్నప్పుడే ఏ విషయమైనా అవగతం అవుతుందని పేర్కొన్నారు. కేసును స్వీకరించడమే కాకుండా ప్రతి కా ర్యక్రమంలో మహిళ న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటంలో న్యాయ వాదుల పాత్ర కీలకమని ఆయన తెలిపారు. పేద ప్రజల రక్షణ కోసం ఐ ఏ ఎల్ పోరాటం చేస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమం వారి హక్కుల పరిరక్షణ కోసం ఐ ఏ ఎల్ కృషి చేస్తుందన్నారు. వృత్తిలో ఎదురవుతున్న సవాలు, న్యాయవాదులపై జరుగుతున్న దాడులు వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలు నూతన చట్టాలపై అవగాహనకు నవంబర్ 30న వరంగల్ జరిగే రాష్ట్ర మహాసభల్లో చర్చించి తీర్మానాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బార్అ సోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, బార్ అసోసియేషన్ కార్యదర్శి డప్పు మల్లయ్య , కేవిఎల్ గుడిపూడి వెంకటేశ్వర్ రావు, బొమ్మగాని శ్రీనివాస్, తొగిటి మురళి, సత్యనారాయణ పిల్లే, బిక్షమయ్య గౌడ్, , కొంపెల్లి లింగయ్య, కాకి రామ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణ మహిళా న్యాయవాదులు పెండం వాణి, కూచిపూడి శశిరేఖ, బి సుజాత , కాసం సరిత, కే ప్రియదర్శిని, న్యాయవాదులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్స్‌లో ప్రతి రోజు ఆహారాన్ని పరిశీలన చేయాలి

- మెనూ ప్రకారం ఆహారం అందించాలి
- సంక్షేమ భవనాల మైనర్ రిపేర్స్ వెంటనే పూర్తి చేయాలి
- కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ నందు విద్యార్థుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఈ రోజు ఐడిఓసి సమావేశ మందిరం నందు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రీ పోస్ట్ మెట్రిక్యులేషన్ హాస్టల్స్ సంక్షేమ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలోకలెక్టర్ తేజస్ మాట్లాడుతూ వసతి గృహాల సంక్షేమ అధికారులు స్థానికంగా ఉంటూ ప్రతి రోజు హాస్టల్స్ ను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారం అందించాలని, త్రాగునీరు ఫిల్టర్ చేసి అందించాలని, మిషన్ భగీరథ నీరు వచ్చే హాస్టల్స్ నందు లీకేజీ సమస్య లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ భవనాలలో ఉన్న హాస్టల్స్ నందు శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, మరుగుదొడ్ల సమస్య లేకుండా చూసుకోవాలని ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే వెంటనే రిపైర్స్ చేయించాలని, అలాగే ప్రైవేటు భవనాల్లో రిపేర్స్ ఉంటే యజమానితో చెప్పి చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు భోజనాలు, టిఫిన్స్ తయారు చేయు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట తయారు చేసే మహిళలు చేతులను, వంట పాత్రలను శుభ్రంగా డిటర్జెంట్ తో కడగాలని, బియ్యం లో పురుగులు లేకుండా చూసుకోవాలని వంటలలో వాడు సరుకులు గడువు తేదిని పరిశీలించి వాడాలని, వంటలకు ఉపయోగించు నీరు బయటకు వెళ్లే విధంగా చూసుకోవాలని, ఆహారాన్ని తయారు చేశాక ఫుడ్ కమిటీ వారు క్వాలిటీ, మెనూ ప్రకారం ఉన్నదా లేదా అని రుచి చూసి చూడాలని కలక్టర్ అధికారులను ఆదేశించారు. హాస్టల్ గదుల కిటికీల తలుపులు మంచిగా ఉండాలని వాటికి మెస్సు జాలీలు అమర్చుకోవాలని, ఎలక్ట్రికల్ సమస్యలు లేకుండా చూసుకోవాలని కలక్టర్ తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన చందుపట్ల వార్డెన్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ నందు ర్యాగింగ్ సమస్య లేకుండా చూసుకోవాలని, ప్రతి హాస్టల్ నందు ఫిర్యాదుల బాక్సులు పెట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రీ మెట్రిక్ హాస్టల్స్ నందు మైనర్ రిపేర్లు నిమిత్తము ఒక లక్ష రూపాయలు కేటాయించు చున్నానని, వెంటనే రిపేర్లు చేయిం చుకోవాలని హాస్టల్ వార్డెన్ లను ఆదేశించారు. మిగతా హాస్టల్స్ అనగా ఎస్సీ ఎస్టీ సొంత భవనాలకు బడ్జెట్ కేటాయింపులు జరిగిన వాటికి రిపేర్లు వారం రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు,ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ అధికారులు లత, శంకర్, అనసూర్య జిల్లాలోని ప్రీ, పోస్ట్ మెట్రిక్యులేషన్ హాస్టల్స్ సంక్షేమ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడరూరల్



నేడు సూర్యాపేటలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం రంగా థియేటర్ చౌరస్తాలో మహాసభలను జయప్రదం చేయాలని మహాసభ దిక్సూచిగా రెడ్ బెలూన్స్ గాలులోకి వదలి అనంతరం మాట్లాడారు. నవంబర్ 29, 30, డిసెంబర్ 1న సూర్యాపేటలో జరుగు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని మహాసభ సందర్భంగా రేపు జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతంగ పోరాట ఉద్యమ కేంద్రమైన సూర్యాపేట జిల్లాలో అట్టహాసంగా జిల్లా మహాసభ నిర్వహిస్తున్నారని ఈ మహాసభలకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, మల్లు నాగర్జున రెడ్డి, ఇంకా జిల్లా నాయకులు హాజరవుతున్నారని దీనికి ప్రజలు రైతులు కార్మికులు హాజరు కాగలరని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, దాసరి శ్రీనివాస్, రామారావు, వెంకటేశ్వర్లు, ప్రసాదు, లింగయ్య, సైదులు, వెంకన్న, సాయిలు, పాల్గొన్నారు.

మునగాల:సీపీఐ(ఎం) జిల్లా మహాసభల సందర్భంగా నేడు సూర్యాపేట గాంధీ పార్క్‌లో నిర్వహించే పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి కోరారు. గురువారం వారు నవతెలంగాణతో మాట్లాడారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న ఎర్ర జెండాను ప్రజలు ఆదరించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ప్రజలు పై భారాలు మోపుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను విస్మరించిందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోలేదన్నారు. అమలు కాని వాగ్దానాల ను చేసి ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. బహిరంగ సభకు మండల ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

నూతనకల్ : నేటి నుండి మూడు రోజులపాటు జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా మండల కమిటీ సభ్యులు బత్తుల తిరుమలేష్ పిలుపునిచ్చారు . గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో మహాసభలకు సంబంధించిన కరప త్రాలను పంపిణీ చేస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో జరిగే బహిరంగ సభకు పార్టీ అభిమానులు మేధావులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బొజ్జ శ్రీనివాసు, సీపీఐ(ఎం) నాయకులు ఫోలేపాక శ్రీను అంజపెల్లి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ట్రాఫిక్ నిబంధనలను ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా పాటించి ప్రమాదాలను నివారించాలని సేఫ్ ఇండియా అనే అంశంపై శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు గురువారం పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్సై ముత్తయ్య శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణ ఏఎస్ఐ రమేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాలలో అత్యధికంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు వాహనదారుడు తమకు ఇష్టం వచ్చిన రీతిగా వాహనాలను నడపకుండా నిబంధన అనుసరిస్తూ పాటిస్తూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయి అన్నారు అదే విధంగా మైనర్లకు వాహనాలను ఇవ్వరాదన్నారు. మైనర్లు వాహనాలు నడపడంపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వాహన దారులకు గులాబీ పువ్వులను అందిస్తూ హెల్మెట్లను ధరించాలని తెలియజేశారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యాన్ని మరియు పాఠశాల విద్యార్థులను ఎస్ఐ ముత్తయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల డీన్ ప్రేమ్ సాగర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పై అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-నేరేడుచర్ల



శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తూ విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా నవంబర్ నెలలో సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ రవీందర్, మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్, కమిషనర్ ఏ అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు, శ్రీ చైతన్య విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరిస్తూ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాగేందర్, చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం సుధాకర్ ఆర్ఐ సునీత నాగేందర్ నాగేశ్వరరావు విజయ్ కృష్ణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చేతికి అందే ఎత్తులోనే విద్యుత్ తీగలు

నవతెలంగాణ-నూతనకల్



మండల కేంద్రంలో ఎడవెల్లి దారి సమీపంలో ఉన్న ఉప్పుల మల్లయ్య వ్యవసాయ బావి వద్ద గత కొన్ని ఏండ్లుగా విద్యుత్తు తీగలు చేతికి అందే ఎత్తులో ఉండడంతో పొలం సాగు చేస్తున్న సమయంలో ట్రాక్టర్‌కు, వరి కోత సమయంలో హార్వెస్టర్‌కు తగిలే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగితే తప్ప నిర్లక్ష్యం వీడని అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ తీగల సరిచేసి సాగుకు ఇబ్బందిగా అడ్డుగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని కోరుతున్నారు.

తాగుడుకు బానిసై వ్యక్తి మృతి

నవతెలంగాణ-మోతే

తాగుడుకు బానిసై వ్యక్తి మృతి సంఘటన మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న మామిడి తోటలో వ్యక్తి మృతి చెందిన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... భద్రాది కొత్తగూడెం జిల్లా చెందిన ఎస్కే నాగుల మీరా (35) తాగుడుకు బానిసై తిరుగుతుండడంతో అతని అత్తగారి గ్రామమైన సూర్యాపేట జిల్లా మోతే మండలములోని నామవర గ్రామానికి అతని కుటుంబం నివాసం ఉంటుందని తెలిపారు మృతుడు సూర్యాపేట పట్టణంలోని మహేంద్ర షో రూమ్ లో కార్ మెకానిక్ పనిచేస్తున్నట్లు తెలిపారు ఈరోజు పనికి వెళ్లకుండా ఇంటి దగ్గర తిరుగుతూ ఖమ్మం సూర్యాపేట రహదారి మార్గంలోని ఒక మామిడి తోటలో మృతి చెందిన ట్లు తెలుసుకున్నారు మృతుని సోదరుడు లాల్ మహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేద ద్రారెడ్డి తెలిపారు అతనికి కుమారుడు కూతురు భార్య ఉన్నారు పోస్టుమార్టం నిమిత్తము సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

శబరిమల బయలుదేరిన అయ్యప్పలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో 16 మంది స్వాములకు ఇరుముడి మహోత్సవం నిర్వహించి అనంతరం శబరిమల బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా అమెరబోయిన శ్రీనివాసరావు గురుస్వామి, బాలే బోయిన పెద్ద వేలాద్రి గురుస్వామి, తుమ్మల వెంకన్న స్వామి, వట్టి కూటి నాగరాజు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, మాలాధారణ స్వాములు, వారి మాతలు, వారి బంధువులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ కోదాడరూరల్



సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్తగా సమ సమాజ సాధనకై అహర్నిశలు కృషిచేసి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన దిశాలి మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర అన్నారు. గురువారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. దేశంలో కులాల కతీతంగా మతాలకతీతంగా బడుగు బలహీన వర్గాలని ఐక్యం చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటం చేసిన వ్యక్తి పూలే అని అన్నారు. అంటరానితనం పోవాలి సామాజిక వర్గం రావాలి అనే నినాదంతో బలహీన వర్గాలను చైతన్యం చేసే వారన్నారు. దేశంలో అంటరాని తనానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని కులరక్కసి నిర్మూలన కోసం ప్రజలు ప్రజాతంత్ర వాదులు మేధావులు ఐక్యం కావాలని ఎవరన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, దాసరి శ్రీనివాస్, మరియన్న ,వెంకటేశ్వర్లు, రామారావు, సైదులు, లింగయ్య ప్రసాద్, వెంకన్న, సతీష్, రాములు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల



లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మిర్యాలగూడ సుప్రియ రెడీమేడ్ డ్రెస్సెస్ షాపు యజమాని అల్లాని సతీష్ సౌజన్యంతో నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేద విద్యార్థులకు 25 మందికి 15వేల రూపాయల విలువైన దుస్తులను క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టుమదు చేతుల మీదుగా విద్యార్థులకూ అందించారు. క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో పేద విద్యార్థులకు దుస్తులు అందించడం అభినందనీయమని, ప్రతి సంవత్సరం సుప్రియ రెడీమేడ్ డ్రెస్సెస్ వారు ఈ విధంగా పేద పిల్లలకు దుస్తులను అందించడం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ రావిరాల శౌరి పాఠశాల ఉపాధ్యాయులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ఎం.బాలు, ఎడవెల్లి జానయ్య, కే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొనుగోలు వేగవంతం చేయాలి: ఆర్డీవో

నవతెలంగాణ-మునగాల



ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోదాడ ఆర్డీవో సూర్య నారాయణ తెలిపారు. గురువారం మునగాల, విజయ రాఘవపురం ఐకెపి పిఎసిఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంటర్స్‌ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోనే ప్రభు త్వ మద్దతు ధర రైతు ఖాతాలలో జమ అవుతుందని తెలిపారు. సన్నధాన్యానికి రూ.500 బోనస్ కూడా జమవుతుందని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేగంగా కొనుగోలు జరపా లని ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు పంపాలని తెలిపారు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందు లు రాకుండా చూడాలని నిర్వాహ కులకు ఆదేశించారు.సన్న ధా న్యం బస్తాలపై ఎస్ మార్క్ ఉండా లని,ట్యాగ్ వేయాలని, రెడ్ కలర్ దారం తో కుట్టలని సూచించారు ఆర్డీవో వెంట మునగాల తహసీ ల్దార్ వలిగొండ అంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారపరాజు రామారావు, వున్నారు.

కస్తూర్బా ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ నాయకులు నోముల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-అర్వపల్లి

కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనాన్ని అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఎడిట్ కమిటీ సభ్యులు నోముల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భోజన విరామ సమయంలో కేజీబీవీ ఉపాధ్యాయులతో కలిసి బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలను ఉపాధ్యాయులకు టీచింగ్ నాన్ టీచింగ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నాగరాణి ఉపాధ్యాయులు విజయ అరుణ లలిత భవాని అరుణ, జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి

నవతెలంగాణ-కోదాడటౌన్



సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను నేటి యువత సాధించాలని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం పూలే వర్ధంతి సందర్భంగా పట్టణం లోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో పూలే విగ్రహ కమిటీ అధ్యక్షులు పాలూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సమా జంలో కుల వివక్ష అంతమొందించాలంటే విద్యే ఏకైక మా ర్గమని నమ్మి బడుగు బలహీన వర్గాల విద్య కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు పూలే అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గుండెల సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, పాలూరి సత్య నారాయణ, వెంకట్రావు, వీరారెడ్డి, అశోక్, మురళి, వెంకట్, యాకూబ్, శేఖర్, రామారావు నెమ్మది దేవమని, పాల్గొన్నారు.

అస్సాం విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- ఫీజుల ఒత్తిడి, మేనేజ్మెంట్ సరిగా లేదని ప్రశ్నిస్తే కొడుతున్నారని ఆరోపణ

నవతెలంగాణ-కోదాడరూరల్



అస్సాం రాష్ట్రానికి చెందిన విద్యార్థిని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన కోదాడ పట్టణంలోని స్నేహ నర్సింగ్ కళాశాలలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితురాలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అస్సాం రాష్ట్రానికి చెందిన నర్గెస్ పర్బిన్ అనే యువతి స్నేహ నర్సింగ్ కళాశాలలో 2వ సంవత్సరం హాస్టల్లో ఉండి చదువుతోంది. కళాశాలలో ఫీజు వేధింపులతో యాజమాన్యం అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎదురు మాట్లాడితే ఇష్టం వచ్చినట్లు దూషిస్తున్నారని తెలిపారు. కళాశాలలో సూసైడ్ నోట్ కూడా రాసి శానిటైజర్ తీసుకొని బుధవారం రాత్రి తాగడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి వార్డెన్ తీసుకొని వచ్చారు. అప్పటినుండి ట్రీట్మెంట్ జరుగుతూనే ఉంది. కానీ యాజమాన్యం మాత్రం పత్తా లేకుండా పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి కళాశాలను సందర్శించి విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలను సహ విద్యార్థులను అడిగి తెలుసుకొని విద్యార్థిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై కళాశాల యాజమాన్యాన్ని వివరణ అడగగా కళాశాల ఫీజు అడగడం వలన ఈ విధంగా చేసుకుంది అని తెలిపారు.

డేటా ఎంట్రీని వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం అదనపు కలెక్టర్ రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ఎస్ఈఈఈపిసి డేటా ఎంట్రీని పరిశీలించి డేటా ఎంట్రీనీ వేగవంతం చేయాలని ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయం లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం పాత సూర్యాపేట లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేయాలని అన్నారు.ప్రస్తుతం తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న వినోద్ కుమార్ ని డిప్యూటేషన్ పై కలెక్టర్ కార్యాలయనికి తీసుకుని ఆత్మకూర్ ఎస్ డిప్యూటి తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న హరిచంద్ర ప్రసాద్ కు తహశీల్దార్ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఏపీఎం మంజుల, ఆర్ఐ స్వప్న సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | నవంబర్ 29, 2024 | www.navatelangana.com

నేడు దీక్షా దీవస్‌ను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి పిలుపు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

నేడు (ఈనెల 29న) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నిర్వహించే దీక్షా దీవస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి పిలుపునిచ్చారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణం, ఆయన మాట్లాడుతూ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2009 నవంబర్ 29న రాష్ట్ర సాధనకు దీక్షను చేశారన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం దేశానికే ఒక రోల్ మోడల్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్‌కి దక్కిందన్నారు. ఒకప్పుడు ఉన్న పరిస్థితులు ఇప్పుడు కాంగ్రెస్ అధికారం రాగానే నిర్బంధాలు మొదలయాయన్నారు. కాంగ్రెస్ చేపట్టిన ప్రజా వ్యతిరేక కార్యక్రమం నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్షా దీవస్ ను విజయవంతం చేసి ప్రభుత్వానికి కనువిప్పు కల్పించాలన్నారు.

రేపు ప్రభుత్వ పాఠశాలల బంద్‌కు ఎస్ఎఫ్ఐ పిలుపు

- వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా బంద్

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా.. రాష్ట్ర ప్రభుత్వం స్పంధించడం లేదని, తగిన చర్యలు తీసుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు, ఆవేదన వ్యక్తపరిచారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. విద్యార్థులు మృతి చెందుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి మంత్రి లేకుండానే 1 సంవత్సరం గడిచిపోతుందన్నారు. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి విద్యాశాఖ, వసతిగృహాలు, గురుకులాలు, కెజిబివిలపై రివ్యూ చేసి, సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుందన్నారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ జయప్రదం చేయాలని కోరారు.

గిరిజన గురుకులాల్లో.. మౌలిక వసతుల కల్పనలో విఫలం

- ఇన్‌చార్జి వార్డెన్లతో కాలం ఎల్లదీత
- నాణ్యతలేని ఆహారం
- పెరిగిన చలి.. ఇప్పటికీ అందని దుప్పట్లు
- చదువుకు దూరమవుతున్న గిరిజన విద్యార్థులు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో గిరిజన గురుకులాలకు సొంత భవనాలు ఉన్నా.. మౌలిక వసతులు కల్పనలో అధికార యంత్రాగం పూర్తిగా విఫలమౌతోంది. పలు గురుకులాలు ఇన్‌చార్జ్ వార్డెన్‌లతో కాలం ఎల్లదీస్తున్నాయి. పర్యవేక్షణ లేకపోవడంతో నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారు. నేటికీ పూర్తిస్థాయిలో చలికాలం వచ్చినప్పటికీ దుప్పట్లు అందించలేదు. గురుకులాలకే ఇన్చార్జిల పాలన ఒకవైపు ఉంటే గమ్మత్తుగా గిరిజన సంక్షేమ శాఖకు జిల్లా అధికారి పూర్తిస్థాయిలో లేకపోవడంతో అక్కడ ఇన్చార్జి పాలన కొనసాగుతుంది. ఇన్చార్జి పాలనలో తగినంత ఫలితాలు రావని గత అనుభవం మనకు చెబుతున్నా. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై నిర్లక్ష్యంగానే ఉంటోంది. గిరిజనుల విద్య పట్ల వారి యొక్క బాధ్యత మనకు ఈ సంఘటనలు చూస్తే అర్థమవుతుంది. నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాస్టల్లో పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లా అధికారులను గురుకులాలలో ఒకరోజు బస చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గురుకుల హాస్టల్ విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితి పర్యవేక్షించడానికి జిల్లా ఆరోగ్య వైద్య అధికారులు హాస్టల్స్‌లలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయించడం, పర్యవేక్షణ పెంచడం అభినందనీయం. రాష్ట్ర ప్రభుత్వం నేటికీ సరిపోను నిధులు కేటాయించకపోవడం బాధాకరం. విద్యకు ప్రధాన పీఠవేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు ఇటీవల గురుకురాల మెనూ పెంచినప్పటికీ నేటికీ అందుకు సంబంధించిన వివరాలు నిధులు హాస్టల్ కు అందలేదు దీంతో గతంలో మాదిరిగా లక్కాపురుగుల అన్నము, నీళ్ల చారు,



పుచ్చిపోయిన కూరగాయలతోటే విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. అల్పాహారంలో పౌష్టికాహారం లోపంతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నారు దీంతో గిరిజన విద్యార్థులు పౌష్టికాహారం లోపంతో ఉంటున్నట్లు విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి.

జిల్లాలో 8 గురుకులాలు..

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు గురుకులాలు విద్యార్థులకు ఒక ఆశ్రమ పాఠశాలతో పాటు రెండు కళాశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు. ఆలేరు, తుర్కపల్లి, మాదాపూర్, బొల్లెపల్లి, భువనగిరి కేంద్రాలలో ఈ ఆస్తులు ఉన్నాయి. తుర్కపల్లి లో ఒకరు, భువనగిరి లోని రెండు హాస్టళ్లకు ఇంచార్జ్ వార్డెన్ ఉన్నారు.

తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య..

యాదాద్రి భువనగిరి జిల్లాలో గురుకులాలలో సీటు దొరకడం గగనమైన సమయం నుండి నేడు ఆ హాస్టల్లో చేరడానికే విద్యార్థులు సుముఖత చూపడం లేదు. దీనికి ముఖ్యమైన కారణం పూర్తి స్థాయిలో వార్డెన్లు లేకపోవడం, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, నాణ్యమైన ఆహారం అందించకపోవడమే. ప్రభుత్వము గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు మోడల్ స్కూల్ ఏర్పరచడం మరో కారణం. వాటిలో సీటు దొరకని వారే ఈ గిరిజన గురుకుల హాస్టల్‌లో ఉంటున్నారు. ఇక్కడ సదుపాయాలు లేకపోవడంతో వారు తిరిగి విద్యకు దూరమవ్వడం బాధాకరం. తుర్కపల్లి మండలం మాదాపురం హాస్టల్లో పిల్లలు హాజరు పట్టిక ప్రకారం ఉండడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

హాస్టల్స్‌పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ..

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్గా నూతనంగా వచ్చిన హనుమంతరావు హాస్టల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఇప్పటికే పలు హాస్టల్స్ సందర్శించి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కోరారు. తను క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లడంతో పాటు జిల్లాలోని అధికారులను నెలకోమారు హాస్టల్స్‌లో నిద్రపోవాలని అందులో భాగంగా విద్యార్థులను కలిసి వారి సమస్యలు పరిష్కారాన్ని కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్స్ కు అధికారులు వెళ్లి పరిశీలించి అక్కడనే రాత్రిపూట బస చేశారు. విద్యార్థులలో భరోసా నింపడానికి కృషి చేశారు.

నిధులు కేటాయించి పర్యవేక్షణ చేయాలి: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు



నేటి సమాజ పరిస్థితుల కనుగుణంగా గిరిజన గురుకులాలకు ప్రత్యేకమైన నిధులు కేటాయించాలి. గురుకులలో పూర్తిస్థాయిలో సమయానుకూలంగా ఏకరూప దుస్తులు, దుప్పట్లు అందించాలి. గురుకులాలను విద్యార్థులను, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడంతో పాటు విద్యార్థులకు విద్యా పట్ల ఆసక్తి కలిగే విధంగా చర్యలు తీసుకోవాలి. అందుకోసం వార్డెన్ పూర్తిస్థాయిలో నియమించి పర్యవేక్షణ చేయించాలి. సరియైన సమయంలో ఏకరూప దుస్తులు, దుప్పట్లు అందించాలి. గిరిజన సంక్షేమ శాఖకు పూర్తిస్థాయి అధికారులు నియమించాలి, ఆ శాఖలో ఖాళీలను భర్తీ చేయాలి. ప్రతి గురుకులంలో గ్రంథాలయం ఏర్పాటు కంప్యూటర్ శిక్షణ ఇప్పించాలి.

ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం



నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కలెక్టర్ పాఠశాలతనిఖీలో విద్యార్థులు కనీసం ఇంగ్లీషు చదవలేకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం భువనగిరి మండలలోని బొల్లెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు ఇంగ్లీష్ చెప్పి వ్రాయించారు. ఇంగ్లీషులో విద్యార్థులు వెనకబడి ఉండడం గమనించినట్టు తెలిపారు. విద్యార్థులు కనీసం ఒక్క సెంటెన్స్ కూడా చదవకపోవడం మరియు సరిగ్గా ఇంగ్లీష్‌లో వ్రాయకపోవడంపై ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ఇంగ్లీష్ తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. హెడ్ మాస్టర్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని ఆదేశించారు. అన్ని పాఠశాలలో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని, పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉందని గుర్తించాలన్నారు. విద్యార్థుల చదువు విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ పాండు, ఉపాధ్యాయులు మున్ని పద్మలత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ అభినందనీయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామంలోని 1, 2వ వార్డులో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ కొంగరి భాస్కర్ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ గురువారం హైదరాబాదు తన నివాసంలోఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 6వ తేదీన మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు భారత లవ కుమార్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు చైర్మన్ కొండమడుగు ఎల్ల స్వామి చెన్నకేశవ దేవస్థానం చైర్మన్ సన్న నరసింహ యాదవ్ ఇట్టమోని నరేందర్ పవర్ యువజన సంఘం అధ్యక్షుడు కొండమడుగు కృష్ణస్వామి ప్రధాన కార్యదర్శి కొండమడుగు పాండు కాంగ్రెస్ అధ్యక్షులు ఇట్టమోని మహేష్ బండారు శేఖర్ రెడ్డి ఇట్టమోని నరసింహ ఒంటెద్దు ఎల్లయ్య పోతగల్ల నరసింహ కొండమడుగు మల్లేశం స్వామి సత్తయ్య నరసింహ యాదయ్య చంద్రశేఖర్ భాస్కర్ శ్రీకాంత్ తరుణ్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు డిసెంబర్ 15, 16, 17 తేదీలలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్లో జరుగుతున్నాయని మహాసభల జయప్రదం కోసం గురువారం, యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు గ్రామాలలో ఇంటింటికి సీపీఐ(ఎం) నిర్వహించి, గోడ రాతలు రాయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించాము అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య, తాగునీటి సమస్య, మూసి కాలుష్య సమస్య, పరిశ్రమల కాలుష్య సమస్య అనేకరకాల ప్రజా పోరాటాలను సిపిఎం నిర్వహించిందని వారు అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత 10 ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రయోజనాన్ని పక్కకు పెట్టి అధికారం కోసం కమిషన్ల కోసం పరిపాలించారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మహాసభలను జయప్రదం చేయాలని వారు అన్నారు. పేరుతోపాటు మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, చిన్నకందుకూరు శాఖ కార్యదర్శి సుబ్బూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

షరతుల్లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి



నవతెలంగాణ-రామన్నపేట

ఎలాంటి షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేసి పత్తి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పత్తి లక్షా ఐదు వేల ఎకరాలు పంట వేశారన్నారు. పండించిన రైతులు పత్తిని అమ్ముకోవడానికి సీసీఐ కేంద్రాలకు తీసుకెళ్లిన రైతులకు పంట వివరాలను నమోదు చేసుకోలేదని సీసీఐ అధికారులు తెలిపి కొనుగోలు చేయలేమని వెనక్కి పంపడం దారుణం అన్నారు. ఆరుగాలం కష్టపడి అప్పులు చేసి పండించిన పత్తిని మధ్య దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని రైతులు ఆర్థికంగా నష్టపోతున్నరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయడలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. కనీసం దండోరా వేయించి రైతులకు అవగాహన కల్పించలేదన్నారు. అవగాహన లేని రైతులు వ్యవసాయ అధికారుల వద్ద పంట నమోదు చేసుకోలేకపోవడంతో ఇప్పుడు రికార్డుల్లో పేరు లేదని కొనుగోలు చేయకపోవడం సరికాదన్నారు. కౌలు రైతులవి కాకుండా పట్టాదారు పాసుబుక్కులు పెట్టి నమోదు చేసుకోవడం మూలంగా కౌలు రైతులు నష్టపోతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా పత్తి పండించిన రైతులు సీసీఐ కేంద్రాల తీరుతో ఆందోళన చెందుతున్నారని, తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి సీసీఐ కేంద్రాల్లో ఎలాంటి షరతులు లేకుండా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని నమోదు కానీ రైతులను గుర్తించి ధ్రువీకరణ పత్రాలు అందించి మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, ఆనంద్, బలగూరి అంజయ్య, మీర్ ఖాజా అలీ పాల్గొన్నారు.

దీక్షా దీవస్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

నేడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే దీక్షా దీవస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామ్‌రెడ్డి, మిట్ట వెంకటయ్యలు పిలుపునిచ్చారు. గురువారం యాదగిరిగుట్ట మండలం బహుపేట, వారు మాట్లాడుతూ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2009 నవంబర్ 29న రాష్ట్ర సాధనకు దీక్షను చేశారన్నారు. 29వ తారీఖున దీక్షా దివాస్ గా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని అన్నారు. ఉదయం 10 గంటల కల్లా భువనగిరి ప్రిన్స్ కార్నర్‌కు చేరుకొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల బీసీ సెల్ అధ్యక్షులు కావిడే మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కుండే క్రాంతి, కుండే శ్రీకాంత్, మాజీ ఉపసర్పంచ్ మోటే నాగరాజు, కుండే శ్రీశైలం, విజయ్, సత్తిబాబు, శ్రీను, సత్యనారాయణ, ఐలయ్య, శ్రవణ్, ప్రశాంత్, యాదగిరి, కుండె రాములు, కుండే బీరయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బహుజన రాజ్యస్థాపన

- భువనగిరి పార్లమెంటరీ కన్వీనర్ కుందారపు కృష్ణ చారి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

తెలుగుదేశం పార్టీతోనే బహుజన రాజ్యస్థాపన అని తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ కుందారపు కృష్ణ చారి పేర్కొన్నారు. గురువారం, యాదగిరిగుట్ట మండలం చొల్లేరు, గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకుడు వద్దిగల బిక్షపతి అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీదే భవిష్యత్తు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ సమన్వయకర్త భువనగిరి పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు రేగు బాల నరసయ్య యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, వంగపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడపల్లి సత్తయ్య, నాయకులు బాలయ్య, బిక్షపతి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు

జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు నవంబర్ 30 ఉదయం 11 గంటలకు కలెక్టరేట్లో ఉపాధి కార్యాలయంలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి తెలిపారు. ఈ ఇంటర్వ్యూలలో అపోలో ఫార్మసీ హైదరాబాద్ వారు పాల్గొని 60 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డి ఫార్మసీ, ఎం ఫార్మసీ చేసినవారు, ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ పూర్తిచేసిన నిరుద్యోగ యువత తమ బయోడేటా, సర్టిఫికెట్లు జిరాక్స్ పత్రులతో హాజరు కావాలని కోరారు.

చందుపట్ల రైతులకు రుణమాఫీ జరగాలి

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు సంబంధించి రుణమాఫీ అయ్యేలా చూడాలని భువనేరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో చందుపట్ల పిఎసిఎస్‌లో రైతు రుణమాఫీ కానందున ఆ రైతు రుణమాఫీపై కలెక్టర్ హనుమంతరావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రుణమాఫీ తొందరగా అయ్యేలా చూడాలని ఆర్డీవో, బ్యాంక్ అధికారులు అగ్రికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. తొందరగా రుణమాఫీ అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో క్రిష్టా రెడ్డి, బ్యాంక్ అధికారులు, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.



పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని సంగెం వద్దగల భీమలింగం వద్ద ఆలయనిర్మాణం చేపట్టి పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సంగెం వద్ద ఈ నెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ పునరుజ్జీవ ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన పాదయాత్ర సందర్భముగా భీమలింగం వద్ద గల శివలింగానికి ఆలయ నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన సందర్భముగా గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి శివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన చేసి మాట్లాడారు. భీమలింగం వద్ద ఆలయ అభివృద్ధికి సీఎం కృత నిశ్చయంతో ఉన్నారని, శివలింగం వద్ద అష్టాదశ పీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. అనంతరం వారు మండలంలోని రెడ్లరేపాక సమీపంలోని మణిగండ్ల గుట్ట వద్ద ప్రభుత్వం ఏర్పాటుచేయనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసి ఎలాంటి అభ్యంతరాలు లేకుండా చూసి సర్వే నెంబర్ల వారీగా పరిశీలించి త్వరితగతిన భూసేకరణ చర్యలు తీసుకోని నివేదిక అందజేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్ అధికారులు, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, వాకిటి అనంతరెడ్డి, భీమా నాయక్, నరేష్ రెడ్డి,చిట్టెడి జనార్ధన్ రెడ్డి, నూతి రమేష్, బాతరాజు బాల్ నర్సింహ,గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, గరిసె రవి, బోళ్ల శ్రీనివాస్, పలుసం సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే



నవతెలంగాణ-వలిగొండ

సామాజిక సమానత్వం కోసం పోరాడి అందరికీ విద్య అందాలనే పోరాడిన సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అయన జీవితాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం పిలుపునిచ్చారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలో కేవీపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో సామాజికంగా అందరికీ అన్ని రకాల అవకాశాలు ఉండాలని విద్య కేవలం కొన్ని వర్గాలకే కాకుండా అన్ని వర్గాల వారికి ముఖ్యంగా మహిళలకు అందుబాటులోకి తేవాలని తన జీవితాంతం పోరాడి తన భార్యని ఉపాధ్యాయురాలిగా మార్చిన గొప్ప సంఘసంస్కర్త సామాజిక విప్లవకారుడు జ్యోతిబాపూలే అని అయన ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు నేటి యువత అయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఏటేల్లి నరసింహ,పోలేపాక గణేష్,బుడిగ జంగాల సంఘం జిల్లా నాయకులు ఎదురుగట్ల యాదగిరి,చిందు కళాకారుల సంఘం జిల్లా నాయకులు గడ్డం సుదర్శన్,కెవిపిఎస్ మండల నాయకులు వేముల లక్ష్మయ్య,కలిమేర

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం

జిల్లా వ్యాప్తంగా పూలే వర్ధంతి కార్యక్రమాలు

నరేష్,కొరబోయిన మహేష్,వేముల రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: అణగారిన వర్గాల అక్షర దీపం మహాత్మ జ్యోతిరావు పూలే అని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అన్నం పట్ల కృష్ణ అన్నారు. జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని పురస్కరించుకొని గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించి మాట్లాడారు. భారతదేశం మనువాద చీకటి రాజ్యాంగంలో అణగారిన వర్గాలకు వెలుగుల బాటలు వేసిన గొప్ప సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సిఐటియు మాయ కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి వనం రాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్లాపురం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ పాల్గొన్నారు.

పూలే మహోన్నత మానవతా మూర్తి: జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు ఎర్ర శివరాజ్

సమాజంలోని అందరికీ స్వేచ్ఛ, సమానత్వం కావాలని కోరుకున్న మహోన్నత మానవతా మూర్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని యాదాద్రి భువనగిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు ఎర్ర శివరాజ్ అన్నారు. గురువారం పూలే వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పించి మాట్లాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు గ్రహీత కొడారి వెంకటేష్ మాట్లాడుతూ చదువు ద్వారానే ఆధునిక సమాజం ఏర్పాటు సాధ్యమౌతుందని భావించిన జ్యోతిరావు పూలే దళిత, బహుజన, బీసీ, మైనారిటీ వర్గాల పిల్లల కొరకు పాఠశాలలు ఏర్పాటు చేసారని ఆయన



అన్నారు. ఈ వర్ధంతి సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ, జిల్లా నాయకులు జాగిల్లాపురం అయిలయ్య, మచ్చ ఉపేందర్, యాకూబ్ ఫకీర్ తదితరులు పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే కు నివాళులు అర్పించారు.

మోత్కూర్: మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతి పురస్కరించుకొని గురువారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో బిసి నాయకులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహ రెడ్డి కమిషనర్ శ్రీకాంత్ బి సి విద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నరసింహ కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు మండల నాయకులు బయ్యని రాజు సుధాగాని పాండు కూరాకుల అంజయ్య కూరెళ్ల ఉప్పలయ్య స్వామీ రాయుడు హన్మకొండ నరసింహ చారి బుర్ర రాము పోచం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, విద్యాభివృద్ధికి, సమాజ మార్పు కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జి.గణేష్ అన్నారు. మండలంలోని కక్కిరేణి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని పాఠశాల ఆవరణంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీ.గోపాల్ రెడ్డి, కె.కృష్ణ, యం.స్వర్ణలత, సామాజిక కార్యకర్త వేముల సైదులు, ధనలక్ష్మి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు భాను శ్రీ, జయలక్ష్మి, అక్షిత, జేశ్విక, శివ, మనోజ్, వర్షిత్, మణికంఠ, లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: సమ సమాజ స్థాపన స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను గురువారం నాడు మండల కేంద్రంలోని కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు మంద కిరణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో కులవివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల కు హక్కులు మహిళలకు విద్యా అవకాసం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతి రావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కె వి పి ఎస్ మండల నాయకులు ఓవల్ దాస్ శ్రావణ్ కుమార్, చింతపట్ల రమేష్, ఎల్ల స్వామి, విష్ణు,కుమార్ ,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మోత్కూరులో మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయినరమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ నాయకులు మర్రి అనిల్ కుమార్ చోల్లేటి నరేష్ అన్నందాస్ విద్యాసాగర్ కుక్కల ఆంజనేయులు మాజీ సర్పంచులు బత్తిని తిరుమలేష్ ఉప్పల లక్ష్మీ యాదయ్య నల్ల ప్రభాకర్ వెల్లేముల వీరస్వామి మొరిగాల రాజయ్య పొన్నె బోయిన మచ్చగిరి బొడిగె రమేష్ ప్రభాకర్ జనార్ధన్ పాల్గొన్నారు.

4

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శుక్రవారం | నవంబర్ 29, 2024 | www.navatelangana.com

విద్యార్థులకు నాణ్యమైన భోజనమందించాలి

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని ఎంఈవో బాలునాయక్ అన్నారు. గురువారం ఆయన మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తిని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు విద్యార్థులకు మెనూ ప్రకారం వారానికి మూడు రోజులు గుడ్లు, రాగి జావాను, తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం అందించాలని లేకుంటే చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కొర్రకృష్ణకాంత్‌నాయక్, ఉపేందర్, తావుర్యా, ముంతాజ్‌బేగం, సంతోష్, అనిత, జ్యోతి, ధనలక్ష్మీ అశ్విని, స్పందన, రాణి, వెంకటరమణరెడ్డి, సంతోష్, అనిత, జ్యోతి, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన కళాజాత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు 2024లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, డీపీఆర్ఓ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల రెండు బృందాలుగా గురువారం ప్రజాపాలన కళాయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా, మొదటి బృందం చౌటుప్పల్ మండలంలోని ఎస్ లింగోటం, మందొలగూడెం, నేల పట్ల గ్రామ పంచాయతీ పరిసర ప్రాంతాలు, అలాగే రెండవ బృందం గుండాల మండలంలోని గుండాల,పెద్ద పడిశాల, వస్త కొండూరు గ్రామ పంచాయతీ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు పాటలతో ప్రచారం చేసినట్లు తెలిపారు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-మర్రిగూడ



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు.గురువారం మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.దేశంలో బ్రాహ్మణ మనుస్మృతి స్త్రీలను, దళితులను,బహుజనులను బానిసలుగా చేసి, అక్షరానికి ఆస్తికి అనేక వివక్షలకు గురి చేసిన మనువాద మనుస్మృతిపై తిరుగుబాటు చేసి గెలిచిన గొప్ప త్యాగశీలుడు పూలే అన్నారు.స్త్రీని బానిసగా చేసిన బ్రాహ్మణ బానిసత్వం నుండి విముక్తి కై దేశంలో స్త్రీకి మొదటగా చదువు నేర్పాలని అది తన ఇంటి నుండే ప్రారంభం కావాలని తన సతి అయిన సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పిన గొప్ప మహోన్నత వ్యక్తి పూలే అన్నారు. బహుజనులకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ వచ్చే వరకు పోరాటం చేయవలసి ఉందని,మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే చూపిన మార్గాన్ని ముందుకు తీసుకుపోవడానికి బహుజనుల అన్ని రకాల పోరాటాలకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బండా శ్రీశైలం, సిపిఎం మండల కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి,ఏర్పుల యాదయ్య,సాలూవోజు రామలింగాచారీ, రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ ముత్యాలు, యస్.కృష్ణయ్య, కె.అంజయ్య, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కరిస్తా

నవతెలంగాణ-క్లాక్‌టవర్



జర్నలిస్టుల సమస్యలన్నీ తన దృష్టిలో ఉన్నాయని, ఖచ్చితంగా అన్ని సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. గురువారం నల్గొండ క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్, నల్గొండ నూతన కార్యవర్గ సభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేయడంతో పాటు శాలువాతో సత్కరించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో మొదటి నుండి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, వారికి న్యాయం చేయాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇంటి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ తరపున విజ్ఞప్తి చేయడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్రస్థాయిలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల పై ఒక పాలసీని తయారు చేస్తున్నామని, దానికి అనుకూలంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇంటి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ వర్గానికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, గౌరవాధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు జూలకంటి అశోక్ రెడ్డి, నేతి ఉపేందర్, ఉయ్యాల లింగయ్య, రవీందర్ రెడ్డి, ఎండి సయ్యద్, అశ్వాక్ అహ్మద్, రామకృష్ణ, బజరంగ్ ప్రసాద్, సోమ చంద్రశేఖర్, రాంప్రసాద్, సత్యం, దశరథ, విజయ్ కుమార్, గుడిపాటి శ్రీనివాస్, అశోక్, మాధురి యాదగిరి, మీసాల శ్రీను, లింగయ్య, వెంకన్న, బాలరాజు, కృష్ణ, శ్రీను, భాస్కర్, రవి, మట్టయ్య, కంది శ్రీను, కోటగిరి రామకృష్ణ, చిక్కుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారులకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి



- రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం

నవతెలంగాణ-మర్రిగూడ

చేతివృత్తిదారులకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండారు శ్రీశైలం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లో వృత్తులను నమ్ముకుని జీవిస్తున్న చేతి వృత్తిదారులు వృత్తిని కోల్పోయి ఉపాధి లేక వలస వెళుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన చేతివృత్తిదారులను నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతో చేతి వృత్తిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.బ్యాంకుల్లో ఎలాంటి షరతులు లేకుండా చేతి వృత్తిదారులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని అందుకు చేతి వృత్తిదారులంతా ఉద్యమించాలని సూచించారు.బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలని ప్రస్తుతం జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల చేతి వృత్తిదారుల సంఘం కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా చెరుపల్లి రాధాకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా సల్వోజు రామలింగ చారి,ఉపాధ్యక్షులుగా పొడిచెర్ల అంజయ్య,సల్వోజు కృష్ణమూర్తి,కమిటీ సభ్యులుగా ఆరుగురిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి,ఏర్పుల యాదయ్య,మర్రిగూడ మాజీ సర్పంచ్ గీత కార్మిక సంఘం మండల నాయకులు వీరమల్ల ముత్యాలు గౌడ్,వెంకటయ్య,తదితరులు,పాల్గొన్నారు.

విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన జ్యోతిరావుపూలే


- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవ తెలంగాణ -నకిరేకల్



అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం జ్యోతిరావు పూలే కృషి చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. గురువారం నర్రా రాఘవరెడ్డి భవనంలో జ్యోతిబాపూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే అన్నారు. మనువాద మనుస్మృతిపై తిరుగుబాటు చేసి గెలిచిన గొప్ప త్యాగశీలుడని పేర్కొన్నారు. స్త్రీలను బానిసత్వం నుండి విముక్తి చేయడానికి ఎంతో కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటిపాక కృష్ణ, ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు, సాకుంట్ల నరసింహ, చెన్నబోయిన నాగమణి, బహు రోజు ఇందిర, గింజల లక్ష్మి, జమదగ్ని పాల్గొన్నారు.

బ్రిడ్జి తాత్కాలిక పునర్నిర్మాణం



నవతెలంగాణ కథనానికి తక్షణ స్పందన

నవతెలంగాణ-నూతనకల్

ఈ నెల 28న నవ తెలంగాణ ప్రచురించిన 'పొంచి ఉన్న ప్రమాదం' అనే కథనానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించారు. మండల పరిధిలోని గుండ్ల సింగారం శివారులో పాలేరు వాగుపై మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షానికి రోడ్డు ధ్వంసం కావడంతో గమనించి నవతెలంగాణ రాసిన కథనానికి స్పందించి గురువారం వెంటనే తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలి



- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నవ తెలంగాణ- త్రిపురారం

ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక భావన పెంపొందించు కోవాలని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 23 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బొర్రాయి పాలెం లో ప్రసిద్ధ శ్రీ దేవీ భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారి ఆలయం చాలా పురాతనమైనది అని ఇక్కడ 23 అడుగుల ఆంజనేయ స్వామి భారీ విగ్రహం ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవడం వల్ల శారీరక, మానసిక ప్రశాంతత కలుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ బిట్టు వసంత , సభ్యులు సత్యనారాయణ. గురవయ్య, వెంకటేశ్వర్లు, హాలియా, నిడమానూరు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్, చంద్రశేఖర్ రెడ్డి , అంకతి సత్యం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు బిట్టు రవి కుమార్, మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మ, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గద్దలలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో బోనస్ అందిస్తున్నం

నవతెలంగాణ- మిర్యాలగూడరూరల్

రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్‌యార్డులో, పీఏసీఎస్ సెంటర్లలో అమ్మిన ప్రతి రైతుకు క్వింటాకు మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ అందించడం జరుగుతుందని మార్కెట్ కార్యదర్శి ఇ.వెంకటేశం గురువారం అన్నారు. అవంతిపురం మార్కెట్‌యార్డులో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘుపతిరెడ్డి, మధుబాబు, శ్రీహరి, సుజాత, రమా, చెన్నానాయక్, పురం రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

డీలర్లు రైతులకు నాణ్యమై విత్తనాలను విక్రయించాలి

- జేడీఏ శ్రవణ్‌కుమార్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



రైతులకు ఎరువుల డీలర్లు, రిటైల్ వ్యాపారులు నాణ్యమైన ఎరువులను, విత్తనాలను మాత్రమే విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి పి.శ్రవణ్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలను కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పకుండా రశీదు ఇవ్వాలని, రశీదుపై రైతుల సంతకాలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఆ బిల్లులు పంట పండించే వరకు దాచి ఉంచాలని తెలిపారు. రైతులు విక్రయించిన విత్తనాలు నాసిరకమైనవి, ఇతర ఇబ్బందులు ఉంటే సంబంధిత వ్యాపారిపై బిల్లు ఉండడం వల్ల చర్యలు తీసుకునేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అదేవిధంగా మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో రైతులు వేసిన నారుమడిని సందర్శించి నారుమడి యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన రైతులకు వివరించారు. వానాకాలం సీజన్‌లో పొలాలు కోసిన రైతులు వరికొయ్యలను తగులబెట్టవద్దని, దీనవల్ల భూమిలో మేలు చేసే పోషకాలు నశిస్తాయన్నారు. ఈ సమావేశంలో ఏడీఏ దేవ్‌సింగ్, ఏవో సైదానాయక్, ఏఈవో గోపి, రైతులు చందర్‌రావు, రవి ఉన్నారు.

సివిల్ జడ్జిగా ఎంపికైన తేజస్విని

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఆంధ్రప్రదేశ్‌లో విడుదలైనటువంటి జూనియర్ సివిల్ జడ్జి ఫలితాలలో కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నూతన గంటి తేజస్విని మొదటి ప్రయత్నంలోనే ప్రతిభ కనబరిచి సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈశ్వర్ దంపతులకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కుమారుడు కిరణ్ బీటెక్ పూర్తి చేసి ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా తేజస్విని ఒకటి నుంచి పదవ తరగతి వరకు పట్టణంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చదవగా ఇంటర్ నల్లగొండ పట్టణంలోని గీతాంజలి కళాశాలలో చదివి, డిగ్రీ హైదరాబాద్లోని నిజాం కళాశాలలో పూర్తి చేసి ఎల్.ఎల్.బి ఢిల్లీ లా కళాశాలలో పూర్తి చేసి పట్టుదలతో చదివి మొదటి ప్రయత్నంలోనే తేజస్విని సివిల్ జడ్జిగా ఎంపిక కావడంతో గురువారం తేజస్విని తల్లిదండ్రులు, బంధుమిత్రులు, పలువురు నాయకులు తేజస్వికి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు.

కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

నవతెలంగాణ-భువనగిరి



ఇంటింటి కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమముకై జిల్లాలో 705 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.మనోహర్ తెలిపారు. గురువారం స్థానిక వెటర్నరీ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఒకరోజు శిక్షణ కార్యక్రమం సిబ్బందికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డిసెంబర్ 2 నుండి 15 వరకు 14 రోజులు ఇంటింటికి తిరుగుతామన్నారు. ఇందులో 148 మంది ఆశాలు, ఇతర సిబ్బంది 141 సూపర్వైజర్‌లను సర్వే కొరకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యాధి గ్రస్తుల గుర్తింపు కార్యక్రమములో భాగంగా జిల్లాలోని అన్ని గృహాలను సందర్శించి ప్రతిఒక్క అనుమానితులను ప్రత్యేకంగా తనిఖీ చేసి కుష్టు వ్యాధి ఉన్నవారిని పరీక్షల కొరకై జిల్లాకు రక్త నమూనాలు పంపించాలన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాను కుష్టు వ్యాధి నిర్మూలన జిల్లాగా తీర్చిదిద్దాలని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి తెలిపారు. పూర్వకాలంలో కుష్టు వ్యాధిగ్రస్తులను అంటరాని వారిగా చూసేవారని, వారిని ఊరికి దూరంగా ఉంచి చికిత్స అందించే వారు. కానీ ఈ ఆధునిక యుగంలో కుష్టు వ్యాధికి ఆధునిక మందులు వాడి పూర్తిగా కోలుకోవచ్చు అని తెలిపారు. కుష్టు వ్యాధిని త్వరగా గుర్తించడం వలన అంగ వైకల్యం బారిన పడకుండా చేయవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమానికి డా. ఎ.వీణ, పిఓడిటి, డిపిఎంఓలు రవిందర్ రెడ్డి రాములు, మాధవి, బసవరాజు, రమశ్రీ నాయిక, వైద్యాధికారులు కుష్టు వ్యాధి నిర్మూలన నోడల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధులు జర్నలిస్టులు

- మండల పరిషత్ అధికారి మల్లేశ్వర్
- జర్నలిస్టులకు సామాజిక కార్యకర్త పగడాల సైదులు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



ప్రభుత్వానికి, ప్రజలకు జర్నలిస్టులు వారిదిగా ఉండాలని మండల పరిషత్ అధికారి మల్లేశ్వర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్లో సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్ ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సన్మాన కార్యక్రమంలో ఆయన ఎస్సై కే వీరశేఖర్, నాయబ్ తహసిల్దార్ నాగమణి, మండల విద్యాధికారి కే శ్రీనివాస్, మండల పంచాయతీ ఆఫీసర్ భిక్షం రాజు లతో కలిసి పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల కోసం చేస్తున్న నిస్వార్థ సేవ లను కొనియాడారు. వారు తమ కుటుంబాలను సైతం పట్టించుకోకుండా, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, అనునిత్యం వారి సమస్యల పట్ల వెన్నుదన్నుగా నిలుస్తూ, వారికి న్యాయం జరిగేటట్టు చూడటంలో, తమ వంతు కృషి చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులను గుర్తించి వారిని సన్మానించడం హర్షనీయమని పగడాల సైదులు యాదవ్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఇటీవల గ్రామంలో బలవన్మరణానికి పాల్పడిన ఏడవ తరగతి విద్యార్థిని మునగాల సౌమ్య కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశాడు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

రైతు పండుగను విజయవంతం చేయాలి

- తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు పండగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో రైతులు తన వ్యవసాయంలో అనేక పంటలు పండించి పండగ జరుపుకునే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28 ,29 ,30 లలో వ్యవసాయ నికి సంబంధించిన అన్ని సాంకేతిక పరిజ్ఞానాలతో సుమారు 150 స్టాలను ఏర్పాటు చేసి రైతులకు పూర్తిగా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. విత్తనాల ఎంపిక విధానం నుండి భూమి సాగు చేయడం భూసార పరీక్షలు నిర్వహించడం నారు పోయడం నాటు వేయడం భూసారాన్ని బట్టి ఎరువులను వాడడం తెగులను బట్టి పెర్టీ సైడ్స్ లు ఎంపిక చేసుకోవడం వరి కోత, నూర్పిడి వంటి అనేక పద్ధతులపై అవగాహన కల్పించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేష్ కుమార్, పాలకమండలి వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న ,డైరెక్టర్లు బత్తుల నాగమల్లు, సంగెం నరసయ్య, వాసం వెంకన్న, కారింగుల ఏక సాయిలు, ఎండి నసీమా బేగం, బానోతు శ్రీను, భూక్య మధు ,పాక అమృత మల్లు కొమ్ము వెంకన్న , బండారు దయాకర్ రైతుల తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని సుంకిశాలకు చెందిన ప్రవాస భారతీయులు పైళ్ల మల్లారెడ్డి సాధన గార్ల సౌజన్యంతో నిర్మించిన శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామీ 27వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారిని అమ్మవార్లను ఎదురుకొని కళ్యాణ వేదిక వద్దకు తోడ్కొని వచ్చి స్వామివారి తిరు కళ్యాణం అంగరంగ వైభవంగా వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కల్యాణంలో స్వామివారికి మల్లారెడ్డి సోదరులు పైళ్ల అచ్చిరెడ్డి దంపతులు, పైళ్ల రాజిరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. కల్యాణంలో ముఖ్య అతిధిగా స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పైళ్ల సంజీవరెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి,స్థానిక మార్కెట్ చైర్మెన్ భీమా నాయక్, వాకిటి అనంతరెడ్డి, బడుగు సత్యనారాయణ, చిట్టెడి జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, పాశం సత్తి రెడ్డి, గుణ్ణం లక్మరెడ్డి, తుమ్మల యూగందర్ రెడ్డి,గరిసె రవి,బాతరాజు బాల్ నర్సింహా, బద్దం సంజీవరెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, బోళ్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రామికుల సమస్యల పరిష్కారానికి సీపీఐ కృషి

నవ తెలంగాణ-ఆలేరు టౌన్

శ్రామికుల సమస్యల పరిష్కారం కొరకు సీపీఐ పనిచేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్ అన్నారు. ఆలేరు మండలం శ్రీనివాసపురం సీపీఐ గ్రామశాఖ సమావేశం పరశురాములు శాఖ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించారు. శ్రీనివాస్‌పురం గ్రామంలో ఇంటి స్థలాల కోసం పాదయాత్ర చేశామన్నారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టిన గడ్డ శ్రీనివాసపురం అని చెప్పారు. భారత కమ్యూనిస్టు ఉత్సవాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. ఆలేరు మండల కమిటీ గ్రామ శాఖల సమావేశం జరుపుకుంటున్న సందర్భంగా జయప్రదం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య మాట్లాడుతూ 2025 పార్టీ సభ్యత్వాన్ని పునరుద్ధరణ కార్యక్రమాన్ని జరుపుకుంటున్న సందర్భంగా, అన్ని గ్రామ శాఖల లో సభ్యత్వ నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరబోయిన సామి, చౌడబోయిన పరశురాములు, చౌడబోయిన సత్యనారాయణ, దండు నరసింహులు, అంజయ్య, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


29న దీక్షా దివస్

నవతెలంగాణ-భువనగిరి

బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరిలో ఈనెల 29న నిర్వహించ తలపెట్టిన దీక్ష దివస్ కార్యక్రమానికి ప్రిన్స్ చౌరస్తా వద్ద స్థలాన్ని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ పరిశీలించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేట్ కృష్ణారెడ్డి ఆరోగ్య సమస్యతో ఉన్నందున వారినీ వారి స్వగృహంలో కలసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, పాల్గొన్నారు.

రహదారి బాగుచేయాలని రోడ్డెక్కిన గ్రామస్తులు

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని చౌటపల్లి గ్రామంలో రహదారి బాగు చేయాలని గురువారం గ్రామస్తులు రోడ్డెక్కారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హుజూర్నగర్ నుండి మట్టపల్లి వెళ్లే రహదారి గ్రామం మధ్యలో గుంతల మాయంగా మారి, దుమ్ము ఇళ్లలోకి వస్తు జబ్బులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుకు అడ్డంగా ట్రాక్టరు బైకులు పెట్టిన ధర్నా నిర్వహించారు. యథేచ్ఛగా మట్టి లారీలు, చెరువు కట్టల ఆధునీకరణ పేరుతో అడ్డగోలుగా తిరుగుతున్నాయని అన్నారు. అధికారులు పట్టించుకోవడంలేదని వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు.

ప్రియాంక గాంధీకి అభినందనలు

నవతెలంగాణ-భువనగిరి

వాయనాడు ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ప్రియాంక గాంధీకి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి అభినందనలు గురువారం డిల్లీలో తెలియజేశారు. ఆమెను గెలిపించిన వాయనాడు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హుజూర్ నగర్



డిసెంబర్ 1న హైదరాబాద్లో జరిగే హలో మాల చలో హైదరాబాద్ పోస్టరును పట్టణంలోని తిలక్ నగర్ నియోజకవర్గం వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు హక్కులను కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ పట్టించుకోవడంలేదని విమర్శించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అన్ని హక్కులను మాలలకు అందటం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుడి తొట్టి ఇరియా కోలాపూడి కళ్యాణ్ మామిడి ఇమ్మానియేల్ కోలపూడి ఏసురత్నం కోలపూడి దయాకర్ లచ్చిమల నాగేశ్వరరావు డేవిడ్ కే రాము దాసరి పున్నయ్య బి అరుణ నీలమ్మ పద్మ నిర్మల పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం

నవతెలంగాణ-చండూరు

ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూనే సమాస మాజ స్థాపనకు ఉద్యమించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. నల్గొండ జిల్లాను సస్యశ్యామల చేసే శ్రీశైలం సొరంగం మార్గం, గండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించకపోవడం వలన పనులు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదు అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని, వ్యవసాయ రంగాన్ని, తీవ్రంగా దీవాలి తీయించాయన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్ష లాగా మారింది అన్నారు. ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, అవినీతి, ధరలు విలయ తాండవం చేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అంబానీ ఆదోని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుందని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, డీపీఆర్‌ను ఆమోదించాలని, ప్రభుత్వ శాఖలో వివిధ రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగ జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిటిమల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి గురువారం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పన్నీరు వీరేశం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రమేష్, సిఐ రమేష్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్, దుంబాల వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు బందరపు బిక్షపతి గౌడ్, పన్నీర్ భరత్, కళ్లెం జహంగీర్, కోల కృష్ణ, బూడిద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ దరఖాస్తులు స్వీకరించాలి

నవతెలంగాణ-చండూరు

రెండు సంవత్సరాలుగా కొత్త పెన్షన్ లు ఇవ్వడం లేదని, కొన్ని దరఖాస్తులు స్వీకరించినా ప్రభుత్వ ఆమోదం లేకపోవడంతో కొత్తవారికి పెన్షన్ మంజూరు కావడం లేదని, వెంటనే దరఖాస్తులు స్వీకరించి పెన్షన్లు అందించాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి అన్నెపర్తి యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఆయన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ అనేక మంది వృద్దులు అరవై ఏండ్లు దాటి, ఆదుకునే దిక్కులేక, ఎటువంటి ఆసరా లేక నరకయాతన పడుతున్నారని, వికలాంగులు, మానసిక స్థితి బాలేనివారు అనేకమంది ప్రాణాలు పోతున్నా పట్టించుకొనే నాధుడు లేదని వాపోయారు. డిసెంబర్ 9న నాలుగు వేలు పెన్షన్ అనివేళ్ళు చూపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు రెండు వేలు కూడా ఇవ్వకుండా మొండి చెయ్యి చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే పెన్షన్ లపై నిర్ణయం తీసుకోవాలని లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

బస్తాకు కిలోన్నర దోపిడీ

75 కేజీల ధాన్యం బస్తాకు.. 77.5 కేజీలు తూకం
వేలకు వేలు నష్టపోతున్న రైతులు
గ్రామాల్లో దళారీ వ్యాపారుల ఇష్టారాజ్యం

నవతెలంగాణ-మునగాల



తరుగు పేరుతో ధాన్యం వ్యాపారులు రైతులను దోపిడి చేస్తున్నారు. బస్తా ధాన్యానికి కిలోన్నర అదనంగా తూకం వేసుకుంటున్నారు. వాస్తవంగా బస్తాధాన్యానికి 75 కిలోలు, గోనేసంచి బరువు కింద మరో కిలో మొత్తం76కిలోల తూకం వేయాలి. అలా కాకుండా వడ్లలో నాణ్యత లేదని సాకు చెబుతూ.. రైతులను ముంచుతున్నారు. మట్టి ఇసుక రాళ్ళు తాలు వుందనే సాకు చూపి 77.5 కిలోలు తూకం వేసుకుంటున్నారు. నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చినా అనేక రకాల కొర్రీలు పెట్టి ఇంకా అదనపు కిలోలకు డిమాండ్ చే స్తున్నారని రైతులు ఆరోపిస్తున్నా రు.గతంలో పట్టాలు అందుబాటులోకి రాని సమయంలో రైతులు నేల మీద కల్లాలు చేసేవారు. అలాంటి సందర్భాల్లో ధాన్యంలో మట్టి ఇసుక వస్తుందని వ్యాపారులు కిలోన్నర తరుగుకింద తీసుకునే వారు. ప్రస్తుతం రైతులు వరికోత యంత్రాలతో వరి పంటలనుకోస్తున్నారు. నూర్పిడి చేసిన ధాన్యాన్ని ప్లాస్టిక్ పట్టాలుపై ఆరబోస్తున్నారు. ఇలాంటప్పుడు ఇక ధాన్యంలో ఏ మాత్రం రవ్వంతైనా మట్టి కలిసే అవకాశమే లేదు. అయినా సంవత్సరాల తరబడి ఈ కిలోల దందా కొనసాగుతున్నా అడిగే దిక్కే లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ వ్యాపారులకు అదనపు కిలోల దోపిడి ఒక హక్కుగా మారింది. ధాన్యం బిల్లులు చేసే సమయంలో రైతులకు చెప్ప కుండానే కిలోన్నర కట్ చేస్తున్నారు. కిలోన్నర ఎందుకు కట్ చేస్తున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే ఇది మామూలే కదా. మేమేం కొత్తగా తీసుకోవటం లేదు కదా కిలోల తరుగు తీసే విధానం కొంత కాలంగా నడుస్తుందని కొట్టి పారేస్తున్నారు. సాగర్ ఆయకట్టు ప్రాంతాల్లో ఈ కిలోల దోపిడి యథేచ్ఛగా కొనసా గుతుంది. అనేక గ్రామాల రైతులకు వ్యవసాయ మార్కెట్ సౌకర్యం అందుబాటు లేదు. దీంతో వేలాది మంది రైతులకు స్థానికంగా వుండే జీరో బేరగాళ్లు, పర్టిలైజర్-పెస్టి సైడ్ వ్యాపారులే దిక్కవుతున్నారు. గ్రామ గ్రామాన లైసెన్సు లేని దళారీ వ్యాపారులు రైతులు నెత్తిన చేతులు పెడుతున్నారు. అధిక శాతం పండిన పంటలను వీరే కొనుగోలు చేస్తున్నారు. మరోదారి లేక నిలువునా వరి పంటలను వీరికే అమ్ముకుంటున్నారు. వారు అడిగిన అదనపు కిలోలను కాదనకుం డా ఇస్తూ నష్టపోతున్నారు. ఇష్టాను సారంగా రైతులను ముంచి లక్షలకు లక్షలు గడిస్తున్నారు. ముందస్తుగా రైతులకు వ్యవసాయ అవసరాలకు విత్తనాలు ఎరువులు పురుగు మందులు నగదుగా అప్పులిస్తారు. ఇచ్చిన అప్పులను రాబట్టుకునేందుకు కల్లాల్లోనే ధాన్యం కాంటావేసుకుంటున్నారు .అక్రమంగా కిలోన్నర కాజేయటం తో రైతు బస్తాకు 35 రూపాయల వరకు దండగ పాలౌతున్నాడు.ఈ లెక్కన ఎకరం లో పండిన 30 బ స్తాల ధాన్యం అమ్మితే వెయ్యి రూపాయలకు పైగానే నష్టపోతున్నా డు. ఈ కిలోల దోపిడితో మండల రైతులు వానాకాలం వేసింగి రెం డు సీజన్లకు కలిపి సుమారు 4 కోట్ల 20 లక్షల వరకు కొల్పొతున్నా రు.రైతుకు అన్ని రకాల పెట్టుబడులు పెరిగి పోయాయి.వ్యవసా యం గిట్టుబాటు కావటం లేదని రైతులు మొత్తుకుంటున్నారు.నా రు పోసిన మొదలు పంట చేతి కొచ్చే వరకు దోపిడి కి గురౌతూనే వున్నారు.అక్రమ వ్యాపారాలను అడ్డుకోవాల్సిన అధికారులు అవే మి పట్టించుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.అడ్డగోలు గా కిలోల దోపిడి కి పాల్పడుతున్న వ్యాపారుల పై చర్యలు తీసు కోవాలని రైతులు కోరుతున్నారు

ఎకరాకు వెయ్యి చొప్పున నష్టం వస్తోంది: నర్రా శ్రీనివాస్ రెడ్డి (రైతు ముకుందాపురం)



నాకు ఎనిమిది ఎకరాల మాగాణి వుంది. పండిన వరి ధాన్యాన్ని దళారీ వ్యాపారులకే అమ్ముకుంటు న్నాను. బస్తాకు అదనంగా కిలోన్నర తూకం వేసుకుంటున్నారు. దీంతో నాకు ఎకరానికి వెయ్యి చొప్పున లాసౌతున్నారు. ఎనిమిది ఎకరాలకు ఎనిమిది వేలు నష్టపోతున్నాను. వానకాలం యాసంగి రెండు సీజన్లకు రూ.16 వేలు అదనంగా తూకంలో వ్యాపారులు కాజేస్తున్నారు. ఈ అక్రమ కిలోల దోపిడిని అరికట్టాలి.

సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



చౌటుప్పల పట్టణంలో సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న వేలాది మందితో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చినారు. గురువారం పట్టణ పరిధిలోని పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ నాయకత్వంతో కలిసి మహాసభలను బ్రోచర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మహోజ్వల పోరాట చరిత్ర కలిగిన సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలు డిసెంబర్ 15, 16, 17 తేదీలలో చౌటుప్పల పట్టణంలోని ఎస్ఎంరెడ్డి ఫంక్షన్‌హాల్లో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం ఆనాటి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లా ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా ఏర్పాటు సంతోషమే కానీ అనేక సమస్యలు నేటికీ జిల్లా ప్రజల్ని వెంటాడుతూనే ఉన్నాయని అన్నారు. ప్రజా సమస్యలను ఈ మహాసభల్లో చర్చించి నూతన పోరాటాలను రూపొందిస్తామని తెలియజేశారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్రకమిటి కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డితోపాట జిల్లా, మండలా నాయకత్వం పాల్గొంటున్నారని ఈ సభలన సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరినారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మున్సిపల్ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, పట్టణ నాయకులు అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ పిలుపునిచ్చారు. మండలంలోని శర్బనపురం గ్రామంలో గురువారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ సీపీఎం కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఇంటింటికీ సీపీఐఎం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయి, పరిష్కరించేటట్లు పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, మాజీ సర్పంచ్ సైదాపురం నరసయ్య, శాఖ కార్యదర్శి కారే రాజు, బుగ్గ ఎర్రయ్య, సూదగాని మల్లేష్, గడ్డమీది యాదగిరి, అంగడి యాదగిరి, రాంచర్ల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

నవతెలంగాణ-చింతపల్లి



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని మాల్ మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కురగాయల మార్కెట్ షాప్ లను ప్రారం భించారు. అనంతరం అయన మాట్లాడుతూ రైతు సంక్షేమ ప్రభుత్వ లక్ష్యమని ప్రజా సంక్షేమా నికి కృషి చేస్తుందనిన్నారు.మాల్ పట్టణ ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితరుల నిత్యావసర వస్తువులు అన్ని ఒకే చోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో తగు చర్యలు చేపట్టామన్నారు. అనంతరం మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజీ జడ్పీటీసీ జంగిడి నర్సింహా యాదవ్, మాజీ జడ్పీటీసీ హరి నాయక్,మాస భాస్కర్, యాంగిరేకుల గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం వెంకట్ నర్సింహా రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్,దేవాలయ చైర్మెన్ ఉరే లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చింతపల్లి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ జెడ్పీటీసీ జటావత్ హరినాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం లోని ప్రశాంతి పురి తండాలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్త సమావేశంలో వారు మాట్లాడారు. రైతు సంక్షేమం అని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చాలని, కాంగ్రెస్ గెలిచిన నాటినుండి ఇప్పటివరకు అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ ప్రజా సంక్షేమాల దృష్ట బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి నడిపే దిశగా ప్రయాణిస్తుందన్నారు. శీతాకాల సమావేశంలో క్యాబినెట్ విస్తరణలో తప్పకుండా బాలు నాయక్ కు మంత్రి పదవి వస్తుందని ఆశాభాం వ్యక్తం చేశారు. అనంతరం కురుమేడ్ గేటు మీద ఉన్నటువంటి భాగ్యమ్మ ఫంక్షన్ హాల్లో ప్రశాంత పురి తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుమార్తె వివాహానికి హాజరై నవదంపతులను శ్రీలత తరుణ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇస్లావతు శీను నాయక్, రూప్ సింగ్ నాయక్, కిషన్ నాయక్, జెసిబి శీను నాయక్, సంతోష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చదువు, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధతో మెలగాలి

పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-నల్లగొండ



సమాజంలో ఆడపిల్లలు చదువు విజ్ఞానం ఆరోగ్యం తమ భద్రతకై ప్రత్యేక శ్రద్ధతో మెలగాలని ఈ సమాజంలో వస్తున్న మార్పులను అధిగమించుటకు కృషి చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలియజేశారు ఈరోజు కనగల్లు మండల కేంద్రంలో గల కస్తూరిబా హైస్కూల్లో విద్యార్థినిలు మహిళలపై జరుగుతున్న హింస- భద్రత పైన సెమినార్ జరిగింది ఈ సెమినార్లో ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎండి సుల్తానా పాల్గొన్నారు.

అమరుల ఆశయసాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ



అమరుల ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం,పాలడుగు నాగార్జున అన్నారు.గురువారం మండలంలోని సరంపేట గ్రామానికి చెందిన నక్క అశోక్ 23వ వర్ధంతి సందర్భంగా నక్క అశోక్ స్తూపం వద్ద చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సల్వోజు రామలింగాచారి, గడగూటి వెంకన్న, నామ సైదులు, నక్క యాదయ్యనక్క నరసింహ, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఆదివారం సెలవు కచ్చితంగా అమలు చేయాలి - సీఐటీయూ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



డిసెంబర్ 1 నుండి ఆదివారం సెలవు దినం నల్గొండ మున్సిపాలిటీ కార్మికులకు కచ్చితంగా అమలు చేయాలని తెలంగాణ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎండి.సలీం డిమాండ్ చేశారు. గురువారం సుందరయ్య భవన్లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో రిలే నిరాహార దీక్షలు చేసిన క్రమంలో ఆదివారం ఖచ్చితంగా సెలవు అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీ ప్రకారం డిసెంబర్ 1న ఆదివారం తో మొదలై ప్రతి ఆదివారం సెలవు దినంగా మున్సిపల్ కార్మికులు ఎవరు విధుల్లోకి రారని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో ఏదైనా ఒక వార్డులో పని ఉంటే ఆదివారం వచ్చిన కార్మికులు మరుసటి రోజు సోమవారం సెలవు దినంగా పాటిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కోట్ల అశోక్ రెడ్డి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ , వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, కోశాధికారి పాలడుగు వెంకటేశం, నాయకులు దాసరి లక్ష్మమ్మ, జీడిమెట్ల నరసింహ, నాగుల కరుణ, పందుల లింగయ్య, చిక్కుల రాములు, మాచర్ల సైదులు శ్రీదేవి ఇస్రము పాండు, అంజయ్య మాగి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ప్రకటించాలి

మోతే : కస్తూరిబా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ప్రకటించాలని ఆ పాఠశాల ఇన్‌చార్జి ఎస్ఓ శ్రీదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీబీవీ యూఆర్ఎస్ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చాలీ చాలని వేతనాలతో దోపిడి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రజిని శైలజ ఎల్లమ్మ కోటేశ్వరి శ్రీలక్ష్మి మల్లేశ్వరి నీలా సరిత విజయలక్ష్మి పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన ధర్మ సమాజ్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ యాతాకుల వెంకన్న సోదరుడు యాతాకుల శ్రీకాంత్ బాబు వివాహ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

డిసెంబర్ 5లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
కలెక్టర్ ఇలా త్రిపాటితో మంత్రి రివ్యూ మీటింగ్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్లిగొండ జి ల్లాలో ధాన్యం కొనుగోళ్ళను డిసెంబర్ 5లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ ఇలా త్రిపాటితో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిసెంబర్ 5 లోగా కొనుగోళ్ళను పూర్తి చేయాలన్నారు.రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం పెన్షన్లకు రూ.6000 ఇవ్వాలి

రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ నయీమ్
పేటలో చేయూత పెన్షన్ దారుల ఆందోళన

నవతెలంగాణ-సూర్యాపేట



కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వికలాంగులకు రూ.6000 పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ నయీమ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదుట జరిగిన దివ్యాంగుల ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చేయూత పెన్షన్లకు రూ.4016, వికలాంగుల పెన్షన్లకు రూ.6000 ఇస్తామని చెప్పిందన్నారు. డిసెంబర్ 3న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 6 గ్యారెంటీలలో భాగంగా చేయూత పెన్షన్ దారులను 12 నెలలుగా పెన్షన్ పెంచకుండా ఇబ్బందులు పెడుతుందని విమర్శించారు. వృద్దులు, వితంతులు ఇతర చేయూత పెన్షన్ దారులు రూ.2016 నుండి రూ.4000 వికలాంగులకు, రూ.4016 నుండి రూ.6000, కండరక్షణత వారికి రూ.15000 పెన్షన్ ప్రతి నెల 5వ తారీకు లోపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు లింగయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు బైరు వెంకన్న ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రవి గౌడ్, టి ఆర్ వి ఎస్ సూర్యాపేట పట్టణ అధ్యక్షులు కంచుకొమ్ముల రాజశేఖర్,షమీం, సుల్తానా, రమణ, లింగయ్య, వెంకటయ్య, శివయ్య పాల్గొన్నారు.

17 శాతం ధాన్యం తేమ ఉండే విధంగా రైతుల ఆరబెట్టుకోవాలి

నవతెలంగాణ-అర్వపల్లి

17 శాతం తేమ ఉండే విధంగా రైతులు ఆరబెట్టుకొని ధాన్యాన్ని కొనుగోలు చేసుకోవాలని ఏఈఓ సత్యం అన్నారు. మండలంలోనికొమ్మాల పీఏసీఎస్, మండల కేంద్రంలోని సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. రైతులు తమ ధాన్యాన్ని తూర్పార పట్టాలి నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్.సత్యం, పీఏసీఎస్ సీఈఓ రామస్వామి, కొమ్మల సెంటర్ ఇంఛార్జి శ్రీకాంత్, ఐకేపీ అర్వపల్లి సెంటర్ ఇంఛార్జి కృష్ణ కుమారి, రైతులు సుధాకర్ రెడ్డి , రమేష్ ఉన్నారు.

చెకుముకి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్టుకు
బాలుర గురుకుల విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-తుంగతుర్తి



చెకుముకి టాలెంట్ టెస్టులో తుంగతుర్తి బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రాజా తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బ్రాహ్మణ కళ్యాణమండపంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో శాస్త్ర, సాంకేతిక రంగానిది కీలక పాత్రని, సామాన్య ప్రజానీకంలో శాస్త్ర ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు, ప్రజలు అలవర్చుకునేందుకు కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదిక సేవలు అభినందనీయమన్నారు. ఈ టెస్టులో కె.సాయి రెడ్డి పదవ తరగతి,పి.శివ సాయి 9వ తరగతి, జి.కార్తికేయ 8వ తరగతి విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు.వీరిని అదేవిధంగా సైన్సు ఉపాధ్యాయులు కృష్ణను ప్రిన్సిపాల్ రాజాతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ,మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాలకు చెందిన కెదరి వంశీ (21.) నకిరేకల్ నుండి చిట్యాల కు స్కూటీ మీద వస్తుండగా.ఏపీ లింగోటం ఫ్లయ్ ఓవర్ మీద గుర్తు తెలియని వాహనాన్ని ఢీ కొట్టారు. దీంతో ఒకరు మృతి చెందారు మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక కామినేని హాస్పిటల్‌కు తరలించారు.

లయన్స్ సర్వీస్ సెంటర్‌ను నిర్మించాలి

మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



లయన్స్ సర్వీస్ సెంటర్ నూతన భవనాన్ని విశాలంగా నిర్మించి భావితరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం స్థానిక లయన్స్ క్లబ్‌లో లయన్స్ సర్వీస్ సెంటర్ నూతన భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. లయనిజం ఎంతో గొప్పదని సేవ చేసేందుకే లయాన్స్ క్లబ్‌ను ఏర్పాటు చేయడమైందని అందులో తాను సభ్యుడుగా ఉండటం అదృష్టమన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు లయన్స్ సర్వీస్ సెంటర్లో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొనగా సెంటర్ చాలా చిన్నదిగా ఉన్నదనీ విశాలమైన నూతన భవనం నిర్మించాలని కోరడంతో తన నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మీలా మహదేవ్, మిల వాసుదేవ్, లయన్స్ కంటి ఆసుపత్రి అధ్యక్షులు దోసపాటి గోపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు కొండపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి వెంపటి శబరీనాథ్, కోశాధికారి మీలా వంశీ, లయన్స్ క్లబ్ సభ్యులు దేవి రెడ్డి రవీందర్ రెడ్డి, దండూరి కృపాకర్, తోట శ్యాంప్రసాద్, పోలబోయిన నరసయ్య యాదవ్, గుడిపూడి వెంకటేశ్వర్ రావు, బొమ్మగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక సైన్స్ సంబరాలు విజయవంతం

శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



సమాజ మనుగడ కోసం సహజ వనరులను రక్షించుకోవడానికి శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగించుకోవాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నల్గొండ డైట్ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డ్వామా పిడి శేఖర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంచుకోవడం కోసం ప్రకృతి మార్పుల్ని అధ్యయనం చేయాలని నిత్యం మన చుట్టూ జరిగే ప్రతిదీ కూడా సైన్స్ తో ముడిపడి ఉందని వారన్నారు పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు కృషి చేయాలని భూమి నీటిని కాపాడుకోవాలని సూచించారు. నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఉత్సాహపూరితంగా రావడం సంతోషదాయకమని విద్యార్థులు పోటీ పరీక్షల్లో వారి ప్రతిభను కనబరుచుకోవడం కోసం ఇలాంటి పోటీ పరీక్షలు ఎంతగానో దామోదపడుతుందన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి మండల స్థాయి సైన్స్ టెస్ట్ పూర్తి చేసుకొని నేడు డైట్ పాఠశాలలో జిల్లా సాయి సైన్స్ టెస్ట్ వచ్చిన విద్యార్థులకు వారు సాధనంగా ఆహ్వానం పలికారు జన విజ్ఞాన వేదిక నిత్యం సైన్స్ టెంపర్ అభివృద్ధి చేయాలన్న ఆకాంక్షతో నిరంతర కార్యక్రమాలు నిర్వహిస్తామని దానిలో భాగంగానే చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా విద్యార్థులకు సైన్స్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అనేక ప్రయోగాలు చేసి విద్యార్థుల సైన్స్ పరిజ్ఞానాన్ని పెంచడం కోసం జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా జీవపరిణామం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపల్ కె.నర్సింహా, బిఈడి కళాశాల ప్రిన్సిపల్ ఎం.పాపయ్య, డీసీసీబీ మాజీ కార్యదర్శి వున్న రవీందర్, జిల్లా మాజీ నోడల్ అధికారి కె.అంజిరెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కోలా శ్రీనివాస్, విద్యాసాగర్ రెడ్డి, మహిళా సమత రాష్ట్ర కన్వీనర్ విమల, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన రెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి కంపల్లి రఫెల్, జిల్లా కోశాధికారి ఉస్మాన్ అలీ, జిల్లా సహాయ కార్యదర్శి కత్తి కోటిరెడ్డి, జిల్లా కార్యదర్శి జంజరాల సైదులు, జిల్లా చెకుముకి కన్వీనర్ వంగురి శ్రీనివాస్, పర్యావరణ ప్రేమికుడు సురేష్ గుప్తా, బైరి గౌతమి, శంకర్, కోకిల, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

జిల్లా అధ్యక్షులు తీగల విజయ్ కుమార్

నవతెలంగాణ-శాలిగౌరారం

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ డిసెంబర్ 1వ తేదీన హైదరాబాదులోని పరేడ్ మైదానంలో నిర్వహిస్తున్న మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తీగల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహ గర్జన పోస్టర్ ను ఆయన ఆధ్వర్యంలో ఆవిష్కరించి, ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు కాలంలో మాలలకు విద్యాపరంగా ఉద్యోగాలపరంగా రాజకీయంగా వెనుకబడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున మన హక్కుల కోసం ఎస్సీ వర్గీకరణ 29 జీవోను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉబ్బని వెంకన్న, పెరమళ్ళ నరేష్, సైదులు, పిట్టల సతీష్, కడారి శ్రీను, గొడుగు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్ల కోసం పుష్పగిరి ఆసుపత్రికి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర పరీక్ష శిబిరం నుండి 57 మందిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని పుష్పగిరి హాస్పటల్ కి పంపిస్తున్న బస్సును మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, రమేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రషిద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- చింతపల్లి

మండల పరిధిలోని మాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు ఎండి.రషిద్ అనారోగ్యంతో బాధపడుతున్నందున మాల్‌లో వారి ఇంటివద్ద పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్, ఆ పార్టీ మండల అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజీ జడ్పీటీసీ జంగిడి నర్సింహా యాదవ్, మాజీ జడ్పీటీసీ హరి నాయక్,మాస భాస్కర్, యాంగిరేకుల గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం వెంకట్ నర్సింహా రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్,దేవాలయ చైర్మన్ ఉరే లక్ష్మణ్,గోపాల్,ముచ్చర్ల యాదగిరి, రవీందర్ గౌడ్,ఆంధ్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్‌లో ప్రత్యేక ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - నాంపల్లి

2024 -25 విద్యా సంవత్సరంలో ఓపెన్ ఇంటర్ లో ప్రవేశాలు పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక అవకాశం కల్పించినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యాసకులు డిసెంబర్ 2 నుంచి 11 లోపు ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తిచేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఉన్నత చదువులు, ఉన్నత ఉద్యోగాలు పొందేందుకు అభ్యాసకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రవేశాలకు ఇదే చివరి అవకాశమని ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్ 9160 38 9007 ను సంప్రదించాలని కోరారు.

వ్యవసాయం మార్కెట్ ను పరిశీలించిన ఏఐకేఎంఎస్ బృందం

నవతెలంగాణ-తిరుమలగిరి

అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు మార్కెట్లో సుదీర్ఘకాలం పెండింగ్లో ఉన్నాయని ప్రతినిధి బృందం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండరి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ జిల్లాలో రెండవ పెద్ద మార్కెట్ అన్నారు. ఈరోజు మార్కెట్ కు 199 మంది రైతులు 5736 క్వింటాల ధాన్యం తెచ్చారు, కానీ ధర మాత్రం 1800 నుండి 2200 వరకు కొనుగోలు చేస్తున్నారు అని అన్నారు. మద్దతు ధర లభించే పరిస్థితి లేదన్నారు. బస్తా తూకం 700 గ్రాములు ఉంటే కేజీ తరుగు తీస్తున్నారని ఇదేమిటని అడిగితే సమాధానం లేదన్నారు.తక్షణమే కొత్త కాంటాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కమిషన్ దారులు గ్రామాలలో ఉన్న రైతులకు ఫోన్ చేసి 2400 క్వింటాకు ఇస్తామని చెప్పి రైతులు ధాన్యం తెచ్చిన తర్వాత 1800 ధర పెడుతున్నారు. ఇదేంటని అని అడిగితే రేపు 1600 ఉంటుంది అని రైతులను బలవంతం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్,ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు పోలేబోయిన లింగయ్య, భయం లింగయ్య,జాజుల సామేలు, కునుకుంట్ల సైదులు, పోలేబోయిన కిరణ్, దేసోజు మధు, దేవయ్య, పరుశురాం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-చిలుకూరు


రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుడైన మాదారపు అంజయ్యకు గురువారం కాంగ్రెస్ నాయకులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదారం అంజయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడడంతో ఎక్కువ మొత్తంలో ఖర్చు అయిందన్నారు. ఈ క్రమంలోనే గతంలో సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ కింద అప్లై చేసుకోవడం వలన మంజూరైనయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొల్లు నాగయ్య కిసాన్ సెల్ నాయకులు గంగిరెడ్డి నాగిరెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కే సొందుమియా వార్డు మెంబర్ కొడారు అనురాధ యూత్ అధ్యక్షుడు నరేష్ సిరాపుర బిక్షం కోడారు కోటయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణంలోని హుజుర్‌నగర్ రోడ్డు బైపాస్ పక్కన గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలం నందు నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ18వ రోజు 500స్వాములకు అన్నదానం చెయ్యడం జరిగింది అన్నారు. స్వాములకు అన్నదాతలుగా యల్ఐసి డేవలప్మెంట్ అధికారి మామిడి బాలకృష్ణ, మాధవి దంపతులు, పప్పుల వీరబాబు రేణుక దంపతుల కుమారుడు సాయి విశాల్ పుట్టినరోజు సందర్భంగా స్వాములకు అన్నదానం చెయ్యడం జరిగింది .ఈ కార్యక్రమంలో నిర్వాహకులు స్వాములు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు ప్రారంభం



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని బాప్టిస్ట్ చర్చ్‌లో గురువారం పోల సమాజ సంఘముల పాస్టరమ్మల క్రిస్మస్ ఆరాధనా ఘనంగా నిర్వహించారు. 52 సంఘముల వారు పాల్గొని యేసు క్రీస్తు జన్మదినాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా సెంటినరి బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ ప్రభుదాస్ మాట్లాడుతూ... ప్రపంచం అంతా జరుపుకునే ఒకే ఒక్క పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. కన్య గర్భమున జన్మించిన యేసుక్రీస్తు లోక పాపముల కోసం మానవ జన్మ ఎత్తి తన ప్రాణం సైతం అర్పించిన మహనీయుడు యేసుక్రీస్తు అని కొనియాడారు. ఆయన మార్గంలో నడిచి మన కుటుంబం ప్రపంచం మొత్తం శాంతి సమాధానంలతో ఉండాలని ఆయన కోరారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి పాస్టమ్మ లకు స్త్రీల సమాజం వారు బహుమతులు అందజేసి సంబురాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమం లో స్త్రీ ల సమాజం అధ్యక్షులు పెద్దపంగ కవిత ,పాస్టర్ సుధాకర్ ,బాప్టిస్ట్ చర్చి సంఘ అధ్యక్షులు జాన్ సుమిత్ర, గౌరవ అధ్యక్షులు మర్రి నెహెమ్యా,సంఘ సభ్యులు, స్త్రీల సమాజం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతీ రావు ఫూలే వర్ధంతి



నవతెలంగాణ -నేరేడుచర్ల

జ్యోతిరావు పూలే 134వ,వర్ధంతి కార్యక్రమాన్ని మండలంకంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక సమూహ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమూహ రైటర్స్ పురం నాయకులు కస్తూరి ప్రభాకర్ జనవిజ్ఞాన వేదిక కొండల్ రెడ్డి కందుకూరి సుదర్శన్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ప్రజల తోపాటుగా ముఖ్యంగా మహిళల అభ్యుదయ సాధికార పితామహుడుగా,సామాజిక సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు ఏ స్వార్థం లేకుండా వారి జీవితాలను సైతం త్యాగం చేసిన ఘనత వారికే దక్కుతుందని తెలియజేస్తూ వారు చేసిన సమాజ సేవలకు గాను ఆదర్శ దంపతులుగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారని తెలిపారు. ప్రిన్సిపాల్ మల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వారి జీవిత చరిత్రను మరియు వారు చేసిన సమాజ సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని జాతీయ నాయకుల విగ్రహాల కూడలిలో ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలోగురువారం మహాత్మ జ్యోతిరావుపూలే 135 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపక కమిటి అధ్యక్షులు ఎ పులిమాల కృష్ణారావ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి ఆడెపు నాగార్జున మాదిగ,సామాజిక ఉద్యమకారులు కుక్కమూడి ముత్యాలు, బీఆర్ఎస్ పెద్దవూర మండల అధ్యక్షులు జటావత్ రవి నాయక్, ముదిరాజుల సంఘం నాయకులు ఈదవెంకన్న, రమావత్ రవి వ ఊరమధు, బొనిగా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

క్లాక్ టవర్ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 134వ వర్ధంతి సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పట్టణ కేంద్రంలో అమరవీరస్తూపం వద్ద జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుయాదవ్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ్ యాదవ్ బొస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు ,మత్స్యకారుల రాష్ట్ర అధ్యక్షులు లోకబోయిన రమణ ముదిరాజ్ ,జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్ ,నామ ప్రసాద్ ,జిల్లా కార్యదర్శి కుకుడాల ఏడుకొండలు ,షర్టు యాదగిరి, జిల్లా అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్ ,చిట్టి మల్ల దశరథ ,మునగాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో గల మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు విశ్వనాథుల శివకుమార్, జిల్లా నాయకులు నారబోయిన శ్రీనివాస్, బోళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నాగర్జున సాగర్ :మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు నార్ల రాందాస్, దళిత సంఘం నాయకులు ఆదాసు విక్రమ్ ,పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల వీరయ్య, గుజ్జుల కొండలు, గాజుల రాము, గుజ్జుల శ్రీను, సల్లోజి శేఖర్ చారి, నందికొండ సత్యం, గుజ్జుల తిమ్మిలు, నల్లబోతుల తిమ్మిలు, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని పెద్ద కాపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ రుద్రవరం లింగస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ , వివిధ పార్టీల నాయకులు ఏర్పుల రాకేష్, ఎర్పుల దామోదర్,మాచర్ల యాదగిరి, ఏర్పుల సైదులు,సాగర్ల నాగరాజు, చింతకింది అజయ్,చెల్లమల్ల మదు , చేకూరి పరమేష్ , మాచర్ల బిక్షం,ఏర్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రం చౌరస్తాలో గురువారం సంఘ సేవకులు,సామాజిక ఉద్యమకారులు మహాత్మ జ్యోతిభా పూలే 138 వర్ధంతి సందర్భంగా స్థానిక క్రాస్ రోడ్ నందు పూలే అధ్యయన వేదిక, బి సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పూలే అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య , అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జై భారత్ బి సి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి,బి సి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, పిడిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డి శంకర్, బి సి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పోరెళ్ళ లక్ష్మయ్య,తిరుమలగిరి పట్టణ అధ్యక్షుడు ముద్దంగుల యాదగిరి, గిలకత్తుల హనుమాన్,మద్దూరి రాములు, వంగరీ సోమకృష్ణ,వంగరీ వెంకన్న, పోలబోయిన లింగయ్య, పులిమాటి వెంకన్నకస్తూరి కృష్ణ, ఎనగందుల రవి, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్ : మహాత్మా జ్యోతిరావు పూలే 134వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మన భారత ప్రథమ సామాజికతత్వవేత్త అయిన పూలే అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. లగచర్ల బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న పీడీఎస్‌యూ రాష్ట్ర బృందాన్ని పరిగి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరైనది కాదని వారన్నారు. అరెస్ట్ చేసిన పీడీఎస్‌యూ నాయకులు వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు రాజు, వేణు, సందీప్, వినయ్, నవీన్, మహేష్, ప్రదీప్, శ్రీను, పవన్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్ : మహాత్మ జ్యోతిరావు పూలే134వవర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిది. బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావులు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహనికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పూవ్వుల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ .బీసీ కుల గణనను వెంటనే పూర్తి చేసి బీసీలకు దమాషా పద్ధతి ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి యలగందుల సుదర్శన్, మేర కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కీర్తి వెంకటేశ్వర్లు, మిట్ట కోల యుగేందర్, బైరు విజయ్ కృష్ణ గౌడ్, దాసరి వెంకన్న యాదవ్, మంతాపురం వెంకటేశ్వర్లు,కోడి లింగయ్య యాదవ్, యలగందుల వెంకటేశ్వర్లు, దోరపల్లి రవి, మట్ట రమేష్ యాదవ్, మానపురి యాదగిరి, బంటు నాగేందర్ ముదిరాజ్, పసలు సైదులు, జక్కుల రామచందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల : భారత సమాజానికి మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు మరువలేనివని ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ అన్నారు. గురువారం ఆదర్శ పాఠశాలలో పూలే వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కుల వ్యవస్థ,మూఢనమ్మకా లు,వితంతు వివాహాలు,దేవదాసి విధానం, స్త్రీల దుర్భరమైన జీవి తాల పట్ల చలించిన తొలి సాంఘి క సంస్కర్త పూలె అని కొనియా డారు.స్త్రీల విద్య కోసం ప్రత్యేక పాఠశాలలు స్థాపించి నాటి అణ గారిన వర్గాల్లో చైతన్యం తెచ్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బూర సైద య్య గౌడ్ పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

నవతెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో నిర్మించిన మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ ఆవిష్కరణలో సబ్బండ వర్గాల ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని మాజీ సర్పంచ్ పార సీతయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అణగారిన కులాల ప్రముఖులతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పూలే విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినప్పటికీ అన్ని వర్గాల ప్రజలు ఆ మహా నాయకుడికి నివాళులు అర్పించే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలూరి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బంగారు నాగమణి, ఈదుల కృష్ణయ్య, చింతాబాబు, ఏపూరి రాజు,చింతలపాటి శ్రీనివాసరావు, భాష బోయిన భాస్కర్, షమీ,బాగ్దాద్,డాక్టర్ బ్రహ్మం, మదీనా మీర, పాండు పాల్గొన్నారు.